


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించండి. షేర్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 104 | కర్నూలు | బుధవారం 27-05-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi



## శివరాజ్‌సింగ్ అప్నాపన్ పుస్తకావిష్కరణ

**ఆవిష్కరించిన మాజీ ప్రధాని దేవేగౌడ**

**వెంకయ్య తదితర ప్రముఖుల హాజరు**




న్యూఢిల్లీ,మే 26(శ్రీచక్ర) కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన 'అప్నాపన్: మై ఎక్స్‌పీరియన్స్ విత్ నరేంద్ర మోదీ' పుస్తకావిష్కరణ కార్యక్రమం దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా జరిగింది. అప్నాపన్ పుస్తకాన్ని మాజీ ప్రధాని హెచ్.డి.దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశానికి అప్నాపన్ పుస్తకాన్ని శివరాజ్ సింగ్ అంకితం చేశారు. దేశాభివృద్ధికి నరేంద్ర మోదీ చేస్తున్న కృషి, ఆయనతో తన అనుభవాలను ఈ పుస్తకంలో కేంద్ర మంత్రి పొందుపరిచారు. పుస్తకావిష్కరణ అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ.. 'రైతు కుటుంబం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ వచ్చారు. 17 ఏళ్ల పాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. దేశంలో ప్రముఖ ముఖ్యమంత్రిగా శివరాజ్ సింగ్ పేరు తెచ్చుకున్నారు. ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం. రాష్ట్రాలు ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలి. ప్రజలకు విద్య, ఆరోగ్యం అందించాలి. మోదీ అంటే 'మేకింగ్ ఆఫ్ ఇండియా డెవలప్‌మెంట్' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు టీడీపీ ఎంపీలు, ఎన్డీఏ నేతలు హాజరయ్యారు.

## రాష్ట్రంలో 'ఫార్మ్ టు హోమ్' విధానం

**రైతుల నుంచి నేరుగా ప్రజలకు ఉత్పత్తులు**

**అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు**





అమరావతి,మే26(శ్రీచక్ర) రాష్ట్రంలో 'ఫార్మ్ టు హోమ్' విధానాన్ని అమలు చేయాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేరేలా కొత్త మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల రైతులకు మెరుగైన ధరలు లభించడంతో పాటు మధ్యవర్తుల ప్రభావం తగ్గుతుందని చెప్పారు. వ్యవసాయ అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయం, ఆక్వా, పశుసంవర్ధక రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి మండలం యడవోలు సమీపంలో 'కోకో సిటీ' ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. అలాగే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు జులై నెలలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కడప జిల్లా పులివెందులలో నిర్మాణంలో ఉన్న ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేసినట్లు సీఎం పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత పరిశీలనకు ఈ ల్యాబ్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఆక్వా రంగానికి ప్రోత్సాహంగా కొత్త ఆక్వా కనెక్షన్లకూ విద్యుత్ సబ్సిడీ వర్తింపజేయనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే మత్స్యకారుల సంక్షేమం కోసం 200 మెకనైజ్డ్ బోట్ల కొనుగోలుకు ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. రైతులు, మత్స్యకారులు, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## చొరబాట్లతో అసహజ జనాభా మార్పుపై కేంద్రం ఉన్నతస్థాయి కమిటీ.. అమిత్‌షా

న్యూఢిల్లీ:(శ్రీచక్ర) అక్రమ వలసలు, ఇతర కారణాలతో దేశంలో చోటుచేసుకుంటున్న 'అసహజ జనాభా మార్పు' )పై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్టు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ 2025 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేసిన ప్రకటనకు అనుగుణంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు.ఈ కమిటీకి రిటైర్డ్ జడ్జి ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత వహిస్తారని, మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారని అమిత్‌షా తెలిపారు. కమిటీ మెంబర్‌గా హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఉంటారని చెప్పారు.దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న జనాభా మార్పులపై కమిటీ సమగ్ర మూల్యాంకనం చేసి పరిష్కారం సూచిస్తుందని అమిత్‌షా తెలిపారు. జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్వం, జాతీయ భద్రత, సామాజిక సమతుల్యత, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు పెను సవాలుగా మారిందన్నారు. మత, సామాజిక వర్గాల స్థాయిలో జనాభా మార్పుల సరళని కమిటీ విశ్లేషిస్తుందని చెప్పారు.



## స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలపై సీఎం చంద్రబాబు సమీక్ష..

**వ్యవసాయ అనుబంధ రంగాలపై కీలక చర్చ**



అమరావతి, మే 26(శ్రీచక్ర) : ఏపీ నారా చంద్రబాబు నాయుడు అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ రంగాలపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. 'స్వర్ణాంధ్ర విజన్ 2047'లో భాగంగా ప్రాథమిక రంగ అభివృద్ధికి సంబంధించిన ఆరు కీలక మిషన్లపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సీఎస్ సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. వ్యవసాయం, హార్టికల్చర్, ఆక్వాకల్చర్, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖల పనితీరు, భవిష్యత్తు కార్యాచరణపై సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నమోదవుతున్న వర్షపాతం పరిస్థితులు, సాగునీటి లభ్యత, రైతులకు విత్తనాల పంపిణీ, పంటల ప్రణాళిక వంటి అంశాలపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగం, ఉత్పాదకత పెంపు, మార్కెటింగ్ సౌకర్యాల విస్తరణ, ఎగుమతుల అవకాశాలపై కూడా సమావేశంలో చర్చించారు. రైతుల ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని అధికారులు వెల్లడించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ అనుబంధ రంగాలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## కర్ణాటకలో అధికార మార్పిడిపై చర్చించలేదు

**నాయకత్వ మార్పు ఊహాగానాలన్నీ అవాస్తవం**

**రాజ్యసభ ఎన్నికలు, కౌన్సిల్ ఎన్నికలపైనే చర్చించాం**

**కర్ణాటకంపై కాంగ్రెస్ పెద్దల సమావేశంపై కెసి వేణుగోపాల్ వివరణ**

న్యూఢిల్లీ,మే26 :(శ్రీచక్ర) కర్ణాటకలో అధికార మార్పిడికి సంబంధించిన అంశంపై కాంగ్రెస్ సమావేశంలో ఎలాంటి చర్చా జరగలేదని కేసీ వేణుగోపాల్ అన్నారు. త్వరలో జరుగనున్న కర్ణాటక రాజ్యసభ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలపైనే సమావేశంలో చర్చ జరిగినట్టు చెప్పారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో కాంగ్రెస్ అధిష్టానం మంగళవారంనాడు జరిపిన ఉన్నత స్థాయి సమావేశం ముగిసింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, కర్ణాటక ఇన్‌చార్జి రణ్‌దీప్ సూర్జేవాలా ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనతరం కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ, 'కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాల్లో ఎలాంటి వాస్తవం లేదు. ఈ సమావేశంలో కేవలం ఎన్నికలకు సంబంధించిన అంశాలే చర్చించాం. కర్ణాటక నుంచి రాజ్యసభ ఎన్నికలు, కౌన్సిల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను చర్చించాం' అని చెప్పారు. చర్చలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కర్ణాటక ఇన్‌చార్జి, తాను పాల్గొన్నట్టు తెలిపారు. ఇతర రాష్ట్రాలతో పాటు కర్ణాటక నుంచి కూడా రాజ్యసభ సీట్ల ఎన్నికలను ప్రకటించారని, దానిపైనే ఈరోజు చర్చించామని, తక్కినవన్నీ ఊహాగానాలేనని వివరించారు. కాంగ్రెస్ 2023లో కర్ణాటకలో అధికారం చేపట్టినప్పటి నుంచి శివకుమార్‌కు పదోన్నతిపై పలుమార్లు ఆయన వర్గం నేతలు డిమాండ్ చేస్తూ వచ్చారు.

## డిజిటల్ యుగంలో ప్రజలకు వైఫై ముఖ్యం

**అందుబాటులో టెక్నాలజీ అవసరం**

**పిఎం వాణిపై సమీక్షించిన మంత్రి పెమ్మసాని**



న్యూఢిల్లీ,మే26(శ్రీచక్ర) : పీఎం వాణి ద్వారా ప్రతి పౌరుడికీ సులభమైన పబ్లిక్ వైఫై అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో పీఎం వాణి అమలుపై ఉన్నతాధికారులతో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులు, ప్రయాణికులు, చిన్న వ్యాపారులు, ఉద్యోగులు సహా ప్రతి ఒక్కరికీ ప్రజా వైఫై కీలక ప్రజా సేవగా మారుతోందన్నారు. వినియోగదారులకు మరింత సులభతరం చేసేలా ల్యాప్ టాప్‌లు, ఇతర సెకండరీ పరికరాలకు క్యూఆర్ ఆధారిత లాగిన్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.మొబైల్ ద్వారా క్యూఆర్ స్కాన్ చేసి సులభంగా ల్యాప్‌టాప్‌ను కనెక్ట్ చేసుకునే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నామని చెప్పారు. తక్కువ సమయం ఇంటర్నెట్ అవసరమయ్యే వినియోగదారుల కోసం 15, 30, 60 నిమిషాల స్వల్ప కాల వినియోగ ఎ÷–లాన్లు ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్, మాల్స్, ప్రజా ప్రదేశాల్లో డిజిటల్ కనెక్టివిటీని మరింత సులభతరం చేయడమే లక్ష్యమన్నారు. పీఎం వాణి హాట్‌స్పాట్‌ల గుర్తింపును మరింత సులభతరం చేసేలా స్టాండర్డ్ నేమింగ్ విధానాన్ని తీసుకు వస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు మరింత వేగవంతమైన, సురక్షితమైన, నమ్మకమైన ఇంటర్నెట్ సేవలు అందించేందుకు పీఎం వాణి వ్యవస్థలో సమగ్ర మార్పులు చేపడుతున్నామని పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా లక్ష్యాలను అనుగుణంగా దేశంలో ప్రతి పౌరుడికి సులభమైన డిజిటల్ కనెక్టివిటీ అందుబాటులోకి తీసుకురావడమే తమ సంకల్పమని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో పీఎం వాణి అమలు వేగవంతం, వినియోగదారుల అనుభవం మెరుగుదల, డిజిటల్ కనెక్టివిటీ విస్తరణ తదితర అంశాలపై అధికారులతో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్ష నిర్వహించారు.

## టీమ్ 2029

**సౌత్ టార్గెట్ గా కేబినెట్ విస్తరణ**

న్యూఢిల్లీ, మే 26(శ్రీచక్ర) ఢిల్లీ రాజకీయాల్లో ఇప్పుడు ఎక్కడ చూసినా కేంద్ర మంత్రివర్గ విస్తరణ గురించిన చర్చలే నడుస్తున్నాయి. మోదీ 3.0 ప్రభుత్వం కొలువుదీరి దాదాపు రెండేళ్లు కావస్తున్న తరుణంలో, పాలనలో సరికొత్త జోష్ నింపేందుకు ప్రధాని భారీ మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ సారి జరగబోయే విస్తరణలో కేవలం ఎంపీలు మాత్రమే కాదు, ఏకంగా ఇద్దరు ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులకు కూడా చోటు దక్కబోతోందనేది ప్రధానంగా వినిపిస్తున్న గాసిప్. ఈ సారి మంత్రివర్గంలోకి మాజీ ముఖ్యమంత్రులను తీసుకు రావడం ద్వారా అనుభవం అనే కార్డును మోదీ ప్లే చేయబోతున్నారు. ఇప్పటికే శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్ లాల్ ఖట్టర్ వంటి వారు కేబినెట్‌లో ఉండగా, మరో ఇద్దరు లేదా ముగ్గురు మాజీ సీఎంల పేర్లు ఇప్పుడు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిని కేబినెట్ స్థాయి హోదాతో కీలక మంత్రిత్వ శాఖలకు అప్పగిస్తారని ప్రచారం జరుగుతోంది. వీరిలో ఇప్పటికే రాజీనామా చేసిన నితీష్ కుమార్ తో పాటు మరో ఇద్దరు ముగ్గురు ముఖ్యమంత్రుల్ని మార్చి మరీ కేంద్రానికి తీసుకువస్తారని అంటున్నారు. 2026 మే నెలలో జరగబోయే ఈ మార్పులను రాజకీయ వర్గాలు 'మిడ్-టర్మ్ రీసెట్'గా అభివర్ణిస్తున్నాయి. పనితీరు సరిగా లేని మంత్రులను సాగనంపి, వచ్చే సాధారణ ఎన్నికల నాటికి పార్టీని, ప్రభుత్వాన్ని బలోపేతం చేసే దిశగా కొత్త ముఖాలను ప్రవేశపెట్టబోతున్నారట. కేవలం సీనియర్లే కాకుండా, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బాగా పనిచేసిన యువ నేతలకు, అలాగే రాబోయే అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు చెందిన నేతలకు ఈసారి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యాన్ని పెంచడం ద్వారా 2029 ఎన్నికల లక్ష్యంగా అడుగులు వేయాలని బీజేపీ హైకమాండ్ భావిస్తోంది.

# సంపాదకీయం

## రూపాయి పతనం...ఎవరికి భారం...

అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో భారత రూపాయి విలువ తీవ్రంగా పతనం అవుతోంది. దీంతో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఇక రూపాయి పథనం విదేశాల్లో చదువుతున్న లక్షలాది భారతీయ విద్యార్థుల జీవితాలను గణనీయంగా ప్రభావితం చేస్తోంది. 'టూ గుడ్ టు గో' అనే యాప్‌లో ఆఖరి నిమిషంలో దొరికే ఈ ఆహారం కోసం విద్యార్థులుగా తాము స్టోర్లకు పరుగు పెట్టాలని, ఒక్క క్షణం ఆలస్యమైనా మరొకరు దాన్ని సొంతం చేసుకుంటారని మాన్వి కోలి చెబుతోంది. లండన్‌లోని కింగ్స్ కాలేజీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఈ ఏడాది మార్చిలో భారత్‌కు తిరిగి వచ్చిన ఆమె, సుమారు మూడు నెలల పాటు ఇలా గడువు ముగియడానికి సిద్ధంగా ఉన్న ఆహారంతోనే కడుపు నింపుకున్నానని చెప్పింది. అప్పుడు డాలర్‌తో రూపాయి విలువ 93 దాటగా, ఇప్పుడు 95 దాటి ఎప్పుడైనా 100 మార్కును తాకొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రూపాయి పతనం విదేశీ విద్యార్థుల జీవితాలను ఎంత కఠినంగా మార్చిందో మాన్వి మాటలు అద్దం పడుతున్నాయిప్రస్తుతం ఒక డాలర్‌కు 95?96 రూపాయలుగా ఉంది. ఇదియూఎస్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఫీజు, హాస్టల్, జీవన వ్యయాలను భారీగా పెంచేసింది. డిస్కౌంట్ ఆహారం కొనడం, దూరాలు నడవడం, టాప్?అప్ లోన్లు తీసుకోవడం, కొందరు స్టేషన్లలో శుభ్రతా పనులు చేయడం వంటి చర్యలు సాధారణమవుతున్నాయి. 2025లో సుమారు 12 లక్షలకు పైగా భారతీయ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు. అయినప్పటికీ, రూపాయి బలహీనత వల్ల ఖర్చులు 5?10 శాతం పెరగడంతో చాలా మంది తమ బడ్జెట్‌ను పునరాలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. యూఎస్‌లో 40 వేల డాలర్ల సెమిస్టర్ ఫీజు కొన్ని సంవత్సరాల క్రితం 30 లక్షలు రూపాయలు అయితే, ప్రస్తుతం దాదాపు 38 నుంచి 40 లక్షల రూపాయలకు చేరుతోంది. ఇది మధ్యతరగతి కుటుంబాలకు భారీ ఎత్తున ఒత్తిడి తెస్తోంది. చాలా మంది విద్యార్థులు ఎడ్యుకేషన్ లోన్లపై ఆధారపడి చదువుతున్నందున, రూపాయి పతనం రుణ మొత్తాన్ని పెంచుతోంది. సెమిస్టర్?వారీ ఫీజు చెల్లింపుల సమయానికి అసలు లోన్ సరిపోకపోవడంతో టాప్?అప్ లోన్లు తీసుకోవాల్సి వస్తోంది. దీంతో వడ్డీ భారం కూడా పెరుగుతోంది. జీవన వ్యయాలు (ఆహారం, రవాణా, పుస్తకాలు) కూడా డాలర్/పౌండ్ ఆధారితమైనందున, నెలవారీ ఖర్చులు గణనీయంగా ఎగిస్తున్నాయి. విదేశాల్లో ఉన్న యువతలో చాలా మంది తమ ఖర్చులను తగ్గించుకోవడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తున్నారు. ఎక్స్‌పైరీ డేట్ దగ్గరలో ఉన్న ఆహారాన్ని డిస్కౌంట్ ధరలకు కొనుగోలు చేయడం, యూనివర్సిటీ క్యాంపస్ నుంచి దూరంగా ఉంటూ కాలినడకన వెళ్లడం, పార్ట్?టైమ్ జాబ్స్ (కొన్ని సందర్భాల్లో శుభ్రతా పనులు కూడా) చేయడం సాధారణం అవుతోంది. ఇది వారి చదువు, ఆరోగ్యం, మానసిక స్థితిని కూడా ప్రభావితం చేస్తోంది. ఈ పరిస్థితి మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులను మరింత ఎక్కువగా బాధిస్తోంది. తల్లిదండ్రులు ఇంట్లో ఇతర ఖర్చుల మధ్య ఈ భారాన్ని మోయాల్సి వస్తోంది. రూపాయి పతనానికి అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ ధరలు, డాలర్ బలం, విదేశీ ఇన్వెస్టర్ల నమ్మకం, వాణిజ్య లోటు వంటి అనేక కారణాలు ఉన్నాయి. దీని ప్రభావం విదేశీ విద్య మీద మాత్రమే కాక, దేశంలోని దిగుమతులు, ద్రవ్యోల్బణం, సాధారణ ప్రజల జీవన వ్యయం మీద కూడా పడుతోంది. విదేశీ విద్యపై ఆధారపడటం సవాళ్లను ఈ పరిస్థితి ఎత్తి చూపుతోంది. ఒకవైపు ప్రపంచ స్థాయి విద్య కోసం వెళు న్న యువత, మరోవైపు ఆర్థిక అస్థిరత వల్ల కలిగే కష్టాలు. ఇది దేశానికి పెద్ద సవాల్. రూపాయి పతనం ఒక ఆర్థిక సూచిక మాత్రమే కాదు. విదేశీ విద్య అనగానే అందరూ ఊహించుకునే రంగుల ప్రపంచానికి, వాస్తవ పరిస్థితులకు ఏమాత్రం పొంతన ఉండటం లేదు. రూపాయి విలువ పడిపోతుండటంతో భారతీయ విద్యార్థులు కనీస అవసరాల కోసం తీవ్రంగా బడ్జెట్ వేసుకోవాల్సి వస్తోంది. పార్ట్‌టైమ్ ఉద్యోగాలతో పాటు డిపార్ట్‌మెంటల్ స్టోర్లు, రైల్వే స్టేషన్లలో ఫ్లోర్ క్లీనింగ్ వంటి పనులు చేయడం, రోజుకు ఒక్కపూట భోజనంతో సరిపెట్టుకోవడం, కొన్నిసార్లు పస్తులుండటం వంటివి సాధారణమయ్యాయి. డిస్కౌంట్లు, రేషన్ సరుకులు, కిరాణా బిల్లులను జాగ్రత్తగా పంచుకోవడం వారి దైనందిన జీవితంలో భాగమైంది. ప్రజా రవాణా, ఖరీదైన క్యాబ్ రైడ్‌లకు బదులుగా కిలోమీటర్ల కొద్దీ నడవడం పరిపాటిగా మారింది"విదేశాల్లో చదువుకునే అవకాశం వచ్చిన ప్రతి ఒక్కరూ సంపన్న కుటుంబం నుంచి రారు. స్కాలర్‌షిప్‌లపై వచ్చేవారు, తల్లిదండ్రులు ఇళ్లు తాకట్టు పెట్టి చదివించే మధ్యతరగతి కుటుంబాల వారే ఎక్కువ" అని మహారాష్ట్రకు చెందిన మాన్వి వివరించారు. ఎడ్యుకేషన్ లోన్ తీసుకుని చదివిన ఆమె, బడ్జెట్ వేసుకునేటప్పుడు రూపాయి విలువ మార్పును పరిగణనలోకి తీసుకోకపోవడం పెద్ద తప్పని అన్నారు. "నేను భారత్ విడిచి వెళ్లినప్పుడు డాలర్ విలువ రూ. 85 ఉంటే, తిరిగి వచ్చేసరికి రూ. 93కి చేరింది" అని ఆమె తెలిపారురూపాయి పతనం విద్యార్థులపై రెండు రకాలుగా ప్రభావం చూపుతోంది. మొదటిది, ట్యూషన్ ఫీజులు, నివాస ఖర్చులు రూపాయిలలో పెరిగిపోవడం. రెండోది, భారత్‌లో తీసుకున్న విద్యా రుణాలు సరిపోకపోవడం. చాలా విదేశీ యూనివర్సిటీలు సెమిస్టర్ల వారీగా ఫీజులు వసూలు చేస్తాయి. రూపాయి విలువ పడిపోవడంతో, తర్వాతి సెమిస్టర్లకు కట్టాల్సిన ఫీజుకు పాత లోన్ సరిపోవడం లేదు. దీంతో కుటుంబాలు అదనపు భారాన్ని మోయలేక 'టాప్-అప్ లోన్లు' తీసుకోవాల్సి వస్తోంది. ఇది వేలాది యువతల కలలు, కుటుంబాల త్యాగాలు, దేశ భవిష్యత్తుపై పడుతున్న ఒత్తిడి. విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థులు కేవలం వ్యక్తులు కాదు వారు దేశ మేధా సంపద. వారి కష్టాలను తగ్గించడం, దేశీయ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, ఆర్థిక స్థిరత్వం కోసం సమగ్ర విధానాలు రూపొందించడం ద్వారా మాత్రమే ఈ సవాలును అవకాశంగా మార్చుకోవచ్చు. ఈ ఆర్థిక ఒత్తిడి విద్యార్థుల చదువుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోందని కార్నెగీ మెల్లన్ యూనివర్సిటీ పీహెచ్‌డీ స్కాలర్ అనీషా గుప్తా అన్నారు.

# కార్డుదారులందరికీ సమయానికి నాణ్యత తో రేషన్ సరుకుల పంపిణీ

**అక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు**

**దివ్యాంగులు, వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ సరఫరా చేయాలి**

**డెలివరీ బాయ్స్ గ్యాస్ సిలిండర్ కు అదనంగా డబ్బు వసూలు చేయకూడదు**

**జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**





కర్నూలు, మే 26 (శ్రీచక్ర): జిల్లాలో చౌక ధరల దుకాణాల ద్వారా కార్డుదారులందరికీ రేషన్ సరుకులు నాణ్యంగా, సమయానికి అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో రేషన్ బియ్యం పంపిణీ, ఈ-పోస్ యంత్రాల పనితీరు, ఎఫ్.పి. షాపుల నిర్వహణ, అక్రమ రవాణా నివారణ చర్యలు, అర్హులందరికీ సరుకుల పంపిణీ, దీపం పథకం అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్డుదారులందరికీ సకాలంలో నాణ్యమైన సరుకులు అందించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సరుకులు సకాలంలో అందుతున్నాయా? నాణ్యత ఎలా ఉంది? ఎవరైనా డబ్బులు వసూలు చేస్తున్నారా? వంటి అంశాలపై ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరిస్తోందన్నారు. ప్రజలకు సరుకులు సక్రమంగా, సమయానికి అందడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. నాణ్యతతో కూడిన సరుకులు అందించడమే లక్ష్యమని, ఎవరూ డబ్బులు వసూలు చేయరాదని హెచ్చరించారు. అక్రమాలు ఎక్కడైనా జరుగుతున్నట్లయితే ప్రజలు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. రేషన్ పంపిణీ ప్రతి నెల 1వ తేదీ నుంచి 10 లేదా 12వ తేదీలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా దివ్యాంగులు, వృద్ధులకు ప్రతి నెలా 25 వ తేదీ నుంచి వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందించడం జరుగుతోందన్నారు. ఎఫ్.పి. షాపుల విషయంలో కూడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఏదైనా షాప్‌పై చర్యలు తీసుకోవాల్సి వచ్చినా ప్రజలకు సరుకుల పంపిణీ ఆగకుండా పక్క షాపులకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సరఫరా కొనసాగించే విధంగా పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ ప్రతి ఎఫ్.పి. షాప్‌లో ఎంత శాతం పంపిణీ పూర్తయింది, ఎంత నిల్వ ఉంది వంటి వివరాలను నిరంతరం పరిశీలిస్తున్నామని చెప్పారు.. అలాగే దీపం పథకంలో గ్యాస్ సిలిండర్ల పంపిణీ విషయంలో కూడా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. ముఖ్యంగా ఆదోని డివిజన్ పరిధిలో ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని తెలిపారు. కొంతమంది డీలర్లు ఉచితంగా ఇవ్వాల్సిన సిలిండర్లపై అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు రావడంతో ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు నిర్వహించి జరిమానాలు కూడా విధించామని వెల్లడించారు. . దీపం పథకం అమలులో భాగంగా డెలివరీ బాయ్స్ ప్రవర్తనపై కూడా ఫిర్యాదులు వస్తున్నాయని, ఇప్పటికే 14 మంది డెలివరీ సిబ్బందిపై చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే ప్రజల సహకారం కూడా చాలా అవసరమని తెలిపారు. సరైన సేవ అందితే అందిందని, సమస్య ఉంటే సమస్య ఉందని ప్రజలు స్పష్టంగా తెలియజేయాలని కోరారు. ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ సిలిండర్ కు అదనంగా డబ్బు వసూలు చేయకూడదని తెలిపారు. సిలిండర్ అందచేసే సమయంలో ప్రజలతో మర్యాదగా, గౌరవంగా వ్యవహరించేలా ఏజెన్సీ లు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం పూర్తి స్థాయిలో చేరేలా అధికారులు, డీలర్లు, ఏజెన్సీలు, ప్రజలు సమిష్టిగా సహకరించాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ విజిలెన్స్ కమిటీ సభ్యులు ముఖ్యంగా రెండు అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. మొదటిగా, అర్హులైన రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులు సమయానికి, పూర్తి స్థాయిలో అందుతున్నాయో లేదో పర్యవేక్షించాలని, రెండవదిగా ప్రజలకు పంపిణీ చేయాల్సిన సరుకులు ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమంగా మళ్లింపుకు గురికాకుండా చూడాలని తెలిపారు. రేషన్ సరుకుల పంపిణీలో ఎలాంటి సమస్యలు తలెత్తినా, వాటిని విజిలెన్స్ కమిటీ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కార చర్యలు చేపడతామని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న హోమ్ డెలివరీ సదుపాయం అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎవరైనా ఆ సేవలను పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ రవాణా, రేషన్ సరుకుల డైవర్షన్‌పై ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఎక్కడైనా అక్రమ రవాణా గుర్తించిన వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ఆరు నెలలుగా పెద్ద ఎత్తున కేసులు నమోదు చేస్తున్నామని, ప్రతి వారం 15 నుండి 20 కేసుల వరకు విచారణ చేపడుతున్నామని వెల్లడించారు. గతంలో సీజ్ చేసిన వాహనాలపై కూడా విచారణ పూర్తయ్యాక సంబంధిత నిబంధనల ప్రకారం జరిమానాలు విధించి వాహనాలను విడుదల చేసినట్లు తెలిపారు. ప్రతి శుక్రవారం ఈ కేసులపై ప్రత్యేక విచారణ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇటీవల ఆదోని, పత్తికొండ ప్రాంతాల నుంచి అక్రమ రవాణా జరుగుతోందని మీడియాలో వచ్చిన కథనాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించామని, సంబంధిత అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమగ్ర విచారణ కొనసాగిస్తున్నామని తెలిపారు. అవసరమైన చోట 6-ఎ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. విజిలెన్స్ కమిటీలలో నాన్-ఆఫిషియల్ సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వడం వెనుక ఉద్దేశం ప్రజల్లో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమేనని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అధికారులు గుర్తించలేని సమస్యలను ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వినియోగదారుల ప్రతినిధులు తెలియజేస్తే సమర్థవంతమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని పేర్కొన్నారు. డీలర్స్ అసోసియేషన్, ఎన్జీవోలు, వినియోగదారుల సంఘాలు తదితర వర్గాల ప్రతినిధులతో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా, రేషన్ సరుకులు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పౌరసరఫరాల శాఖ అధికారులు, విజిలెన్స్ కమిటీ సభ్యులు, పోలీసు శాఖ సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.. గత కొద్ది నెలల క్రితం ఆదోని ప్రాంతంలో నిర్వహించిన తనిఖీలలో పట్టుబడిన అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రతి దశలో కట్టుదిట్టమైన నిఘా అవసరమని తెలిపారు. చెక్‌పోస్టులు, రైస్ మిల్లులు, గోదాములు, రవాణా మార్గాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అనంతరం రేషన్ సరుకులు పంపిణీ, గ్యాస్ సిలిండర్ల సరఫరా అంశాలపై కమిటీ సభ్యులు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్, కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు

# అక్రమ దారుల కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు, పట్టించుకోని రెవెన్యూ అధికారులు,చోద్యం చూస్తున్న సిబ్బంది,



పెద్దకడబూరు, మే, 26( శ్రీ చక్ర) : ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లకుండా వారికి నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించాలని తెలిపారు. ఈ స్థలంలో అక్రమ నిర్మాణాలు జరగకుండా నిలిపివేయాలని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఫోరమ్, ఫర్, ఆర్టిఐ,జిల్లా కార్యదర్శి బొగ్గుల తిక్కన్న ఫిర్యాదు చేశారు.రెవిన్యూ అధికారులు చర్యలకు ఉపక్రమించుకుంటే హైకోర్టును ఆశ్రయించి మండమాస్, పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 262/ జీ3 లో 3.38 విస్తీర్ణంలో ప్రభుత్వ భూమిపై ఉన్న అక్రమ కబ్జాదారులకు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేసి కబ్జా కోరల్లో చిక్కుకున్న స్థలమును వెంటనే ఖాళీ చేయించాలని తెలిపారు. ఈ స్థలంలో జరుగు అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జిల్లా కార్యదర్శి బొగ్గుల తిక్కన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ క్లినిక్ లో ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 262 /జీ3 లో 3.38 విస్తీర్ణంలో ప్రభుత్వ స్మశాన ఓపెన్ సైట్ భూమిగా రికార్డులో నమోదయి ఉందన్నారు. ఈ భూమిని గ్రామ ప్రజలు ఉపయోగించుకునేలా అత్యంత ప్రభుత్వ ప్రజా ప్రయోజన భూమి అని, ఇటీవల కాలంలో కొందరు వ్యక్తులు ఫేక్ పట్టాలు పొంది చట్ట విరుద్ధంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకునే విధంగా అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమిపై ఈ విధమైన అక్రమ కబ్జాలు జరగడం ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ చట్టం 1905 మరియు సంబంధిత రెవెన్యూ నిబంధనలకు వ్యతిరేకమని ఈ విషయంపై పలువార్లు పి.జి.ఆర్.ఎస్. నందు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని పేర్కొన్నారు. మరొసారి 9-3-2026 వ తేదీన ఖఉఖీలో ఫిర్యాదు చేయడం జరిగిందని గ్రీవెన్స్ నెంబర్ 20 26 0 3 0 9 27 81 ఫిర్యాదు మేరకు గ్రామ సర్వేర్ ,సర్వే నిర్వహించి హద్దులు గుర్తించి ఇందులో 33 మందిని ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ దారులుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. అయితే ఈ కబ్జాదారులకు రెవెన్యూ నోటీసులు ఇచ్చి వారి దగ్గర ఉన్న ఫేక్ పట్టాలను రద్దు పరచి కబ్జాదారులను స్థలం నుండి ఖాళీ చేయించాలని కలెక్టర్ కువిన్నవించుకున్నాడు. అంతేకాకుండా సదరి ప్రభుత్వ స్థలములో ప్రస్తుతం ఎలాంటి అనుమతులు లేకుండాఖఖఓ, ఔా 430 కలిగిన వ్యక్తి శాశ్వత నిర్మాణాలను వేగంగా చేపడుతున్నారు. ఈ ప్రభుత్వ భూమి కోట్ల రూపాయలు విలువ చేస్తుందని భవిష్యత్తులో ప్రజా అవసరాలకు లేదా ప్రభుత్వ కార్యాలయాల, నిర్మాణాలకు ఎంతో ఉపయోగపడుతుందని ఇలాంటి విలువైన భూమిని అక్రమార్కుల చేతుల్లోకి వెళితే ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై తక్షణమే స్పందించి సంబంధిత రెవెన్యూ అధికారులను తహశీల్దార్ /ఆర్డీఓ ను ఆదేశించి సదరి స్థలంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని కోరుతున్నాను. అలాగే అక్రమ కబ్జాదారులకు తక్షణమే రెవెన్యూ నోటీసులు జారీ చేసి సదరు ప్రభుత్వ స్థలాన్ని పూర్తిగా ఖాళీ చేయించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారులను కోరడమైనది. వారం రోజుల్లో రెవెన్యూ అధికారులు కబ్జా దారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడకపోతే చట్టపరంగా హైకోర్టును ఆశ్రయించి మండమాస్ పిటిషన్ దాఖలు చేసి ప్రభుత్వ భూమిని కాపాడుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన హెచ్చరించారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం.


**పల్టీలు కొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.**

**30 మందికి గాయాలు.**

అనంతపురం ,గుత్తి మండలం వన్నెదొడ్డి గ్రామ సమీపంలో జాతీయ రహదారి 44పై మంగళవారం ఉదయం తీవ్ర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి అనంతపురం వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి బోల్తా పడటంతో బస్సులో ప్రయాణిస్తున్న 30 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. ఎదురుగా వస్తున్న లారీని తప్పించే క్రమంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో బస్సు మూడు పల్టీలు కొట్టి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో బస్సులో ఉన్న ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే గుత్తి పోలీసులు, 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అయితే పది మంది పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వారిని అనంతపురం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై గుత్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. బస్సు వేగం, డ్రైవర్ నిర్లక్ష్యం, వాహన ఫిట్‌నెస్ వంటి అంశాలను పరిశీలిస్తున్నాం . రాత్రిపూట లాంగ్ రూట్ బస్సుల్లో డ్రైవర్ అలసట, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల ఇలాంటి ప్రమాదాలు పునరావృతమవుతు ఒడటం ప్రయాణికుల్లో ఆందోళన రేపుతోంది

# పభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం,ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర రెడ్డి వెల్లడి,

ఎమ్మిగనూర్, మే, 26( శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరత లేకుండా చర్యలు చేపట్టనున్నట్లు అదే విధంగా ప్రజలకు నాణ్యమైన మెరుగైన వైద్యం అందించే విధంగా పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆసుపత్రిలో 1,024 ప్రసావాలను విజయవంతంగా నిర్వహించగా అందులో 281 సిజేరియన్ ఆపరేషన్ల ద్వారా శస్త్రచికిత్సలు నిర్వహించామని ప్రభుత్వ వైద్యులు తెలిపారు. ఆసుపత్రి వైద్య సేవలను ప్రమాణానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే ముఖ్యంగా గుండెపోటుతో వచ్చే రోగులకు అత్యవసర మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. సుమారు రూ. 50 వేల విలువైన 'స్టెమీ' (ాఇఓఎ) ఇంజెక్షన్లను 41 మంది గుండె రోగులకు ఉచితంగా అందించి వారి ప్రాణాలను కాపాడటం జరిగిందని ప్రభుత్వ జనరల్ హాస్పటల్ సూపర్డెంట్ తెలిపారు. ప్రజలు, మహిళలు ప్రాణాలను కాపాడటంలో ప్రభుత్వ వైద్యులు చేసిన సేవలు శుభాభినందననియమ అని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ సేవల వల్ల పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుతోందని తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రిలో అవసరమైన వైద్య సిబ్బంది, నర్సులు, వైద్య పరికరాలు తదితర సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వ సహకారంతో త్వరలోనే చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బివి. తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బీవీ తెలిపారు. ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిని ఆదర్శవంతమైన ప్రభుత్వ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సాయి శక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర రెడ్డి స్పష్టం చేశారు.



# పారదర్శక సేవలతో ప్రజాభిప్రాయాన్ని మెరుగుపరచాలి

## నగరపాలక హెల్ప్‌లైన్‌తో వేగవంతమైన సేవలు

### కొత్త హెల్ప్‌లైన్ నెంబర్ ప్రారంభించిన కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూలు, మే 26 (శ్రీచక్ర): నగరపాలక సంస్థ సేవలు ప్రజలకు సులువుగా, వేగంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ప్రజలు కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా ఉచితంగా కాల్ చేసి పలు రకాల సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్‌ను మంగళవారం నగరపాలక కార్యాలయంలోని హెల్ప్ డెస్క్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాల మరమ్మత్తులు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మత్తులు వంటి ప్రాథమిక సేవలకు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలను సులభంగా తెలియజేసేందుకు ప్రత్యేక టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుల కోసం 1800 425 9766 నెంబర్‌కు కాల్ చేయవచ్చని, వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు పంపాలనుకునే వారు 7422992299 నెంబర్‌ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ గది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రజల సౌకర్యార్థం కూర్చొనే ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, ఎండ నుండి రక్షణ కోసం గ్రీన్ షెడ్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. హెల్ప్ డెస్క్‌లో పనిచేసే సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కమిషనర్ ఆదేశించారు. కాల్స్, వాట్సాప్ సందేశాల ద్వారా వచ్చే ఫిర్యాదులను సామరస్యంగా పరిష్కరించాలని సూచించారు. సమస్య అందిన వెంటనే సంబంధిత అధికారులకు, విభాగాధిపతులకు సమాచారం అందించి త్వరితగతిన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, మేనేజర్, ఆర్వో జునైద్, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎంఈ గిరిరాజ్, సూపరింటెండెంట్లు రామకృష్ణ, క్రిస్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.

## పనితీరు మెరుగుపరుచుకోండి

### క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి


### ప్రాధాన్యత క్రమంలోనే అంచనాలు రూపొందించాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూలు, మే 26 (శ్రీచక్ర): నగరపాలక ఇంజినీరింగ్ విభాగ అధికారులు తమ పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో ఇంజినీరింగ్ విభాగ అధికారులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మత్తులు, నిర్వహణ పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ అధికారులు ప్రతిరోజూ ఉదయం కనీసం రెండు గంటల పాటు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పరిశీలించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా సమయంలో అమినిటీస్ కార్యదర్శులు తప్పనిసరిగా ఫీల్డ్‌లో తిరిగి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అధికారికి వైర్‌లెస్ సెట్లు తప్పనిసరిగా ఉండాలని, ఏసీసీఎంఎంఎస్ యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, నాణ్యత ప్రమాణాలు పాటించిన తరువాత మాత్రమే బిల్లులు మంజూరు చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. పనులు పూర్తిస్థాయిలో ముగియకముందు బిల్లులు చేయరాదని, ఫినిషింగ్ పనుల్లో నిర్లక్ష్యం సహించబోమన్నారు. ఇష్టానుసారంగా అంచనాలు రూపొందించకుండా, నిధుల లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యత క్రమంలోనే ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యుత్తు దీపాలు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మత్తులు వంటి ప్రాథమిక అవసరాలకు సంబంధించి ఏడాది కాలానికి ముందస్తు పక్కా ప్రణాళికతో నిర్వహణ పనులు చేపట్టాలని సూచించారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో భాగంగా వచ్చే వారం చేపట్టనున్న పూడికతీత పనులకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. నగరంలో ప్రస్తుతం ఉన్న రహదారుల మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలన్నారు. పైప్‌లైన్, కొళాయి పనుల కోసం తవ్విన రహదారులను సంబంధిత యజమానులతోనే వెంటనే పూడ్చించాలని సూచించారు. భవిష్యత్తులో ఎక్కడైనా గుంతలు కనిపిస్తే వెంటనే పూడ్చివేయాలని, డబ్ల్యూబీఎం రహదారుల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా ట్రీ గార్డులు ఏర్పాటు చేసి వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాటర్ ఫౌంటెన్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. తాగునీటి సరఫరా, నిర్వహణ పనుల్లో కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోమని కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, హార్టికల్చర్ ఏడి, ప్రతాప్ రెడ్డి, డీఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## అక్షరాస్యత లక్ష్య సాధనలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి





నంద్యాల, మే 26 (శ్రీచక్ర): జిల్లాలో ప్రజలకు అందించే సేవలలో పారదర్శకత, మర్యాదపూర్వక వ్యవహారం మరియు పనితీరు మెరుగుదలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డీఎల్‌డీఓలు, ఎస్‌జీఎస్‌డబ్ల్యూ మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించే ప్రతి స్థాయిలో బాధ్యతాయుత వ్యవహారం కనిపించాలని, ముఖ్యంగా స్వర్ణగ్రామ-స్వర్ణవార్డు కేంద్రాలలో సిబ్బంది పనితీరుపై ప్రజల అభిప్రాయాలను క్రమం తప్పకుండా సేకరించాలని ఆదేశించారు. కార్యాలయ సమయాల్లో సిబ్బంది అందుబాటులో ఉండడం, ప్రజలతో మర్యాదగా ప్రవర్తించడం, అదనపు వసూళ్లకు తావులేకుండా సేవలు అందించడం వంటి అంశాలపై ప్రత్యేకంగా పర్యవేక్షణ నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. డిజిటల్ అసిస్టెంట్లు తప్పనిసరిగా కౌశల్య పరీక్ష పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఆర్టీజీఎస్ స్థాయిలో పనితీరును నేరుగా పర్యవేక్షిస్తున్నందున ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సెక్రటేరియట్ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రజలకు అందించే సేవలను వాట్సాప్ యాప్ ద్వారా నిర్వహించడం ద్వారా సేవలపై ప్రజల విశ్వాసం పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయి నుండి అన్ని ఫైళ్లను ఇ-ఆఫీస్ విధానంలోనే పంపించాలని, మాన్యువల్ విధానాలను పూర్తిగా నివారించాలని స్పష్టం చేశారు. అధికారుల పనితీరును ఒపిటిఎస్ ద్వారా అంచనా వేస్తున్నామని, హాజరు, ఇ-ఆఫీస్ వినియోగం, కర్మయోగి కోర్సులు తదితర అంశాల ఆధారంగా ర్యాంకులు నిర్ణయించబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాను పనితీరు పరంగా అగ్రస్థానాల్లో నిలపడానికి ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజాభిప్రాయంలో చిన్న స్థాయి మెరుగుదల సాధించడమే పెద్ద సవాలుగా ఉంటుందని, అయినప్పటికీ జిల్లాను టాప్-5లో నిలబెట్టే లక్ష్యంతో అధికారులు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.×జిల్లాలో అక్షరాస్యత కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయండి - కలెక్టర్ప్రస్తుతం జిల్లాలో ఇంకా 2.24 లక్షల మంది నిరక్షరాస్యులు ఉన్నారని తెలిపారు. ఈ ఏడాది 1.12 లక్షల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మే 28 నుంచి జూన్ 28 వరకు లెర్నర్స్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసి, వాలంటీర్లకు లెర్నర్లను కేటాయించాలని ఆదేశించారు.× ×లెర్నర్ల వివరాల్లో ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, తల్లిదండ్రుల సమాచారం ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. జూలై 21 నుంచి మార్చి 15 వరకు నిర్వహించే తరగతుల్లో మొత్తం 100 గంటల బోధన, 32 ప్రాక్టీసు వర్క్‌షీట్లు, ఆడియో-విజువల్ శిక్షణ ఉండనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 15 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారిని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, డబ్ల్యూఎంఏ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లలితాభాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవల్లో పారదర్శకత పెంచి ప్రజల్లో సానుకూల అభిప్రాయం తీసుకురావాలి

### ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేయాలి.. పర్సెప్షన్ సర్వేలో మెరుగైన ఫలితాలు సాధించాలి:జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






నంద్యాల, మే 26 (శ్రీచక్ర): ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రజల సంతృప్తి అత్యంత కీలకమని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజల వద్ద విశ్వాసాన్ని పెంపొందించే విధంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో పెన్షన్ పంపిణీ విధానం, ప్రజల అభిప్రాయ సేకరణ, పారదర్శక సేవల అమలుపై మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డీఎల్‌డీఓలు, ఎస్‌జీఎస్‌డబ్ల్యూ మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, డబ్ల్యూఎంఏ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్య నారాయణ, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లాలితాభాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజల్లో ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై సానుకూల అవగాహన పెంపొందించేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని మండల అధికారులను ఆదేశించారు. పెన్షన్ పంపిణీకి సంబంధించిన విధానాలపై ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జిల్లాలోని 4 వేలకుపైగా పెన్షన్ పంపిణీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వాటి ఫోటోలను రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని యంపిడిఓ లను ఆదేశించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల స్పందనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తున్నదని, ఇప్పటికే 49 శాఖల పనితీరుపై పర్సెప్షన్ సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 2 లక్షల 16 వేల మంది పెన్షన్ లబ్ధిదారులకు ప్రతి నెల రూ.98 కోట్ల మేర పెన్షన్లు అందజేస్తుండగా, రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.3500 కోట్లు ఖర్చు చేస్తున్న నేపథ్యంలో ప్రజల్లో అసంతృప్తికి తావులేకుండా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పెన్షన్ పంపిణీపై నిర్వహించే సర్వేల్లో "ఇంటి వద్దకే పెన్షన్ అందించారా?", "అధికారుల ప్రవర్తన ఎలా ఉంది?", "లంచం లేదా ఇతర డబ్బులు అడిగారా?" అనే మూడు కీలక ప్రశ్నలను అడుగుతున్నట్లు కలెక్టర్ వివరించారు. పెన్షన్లను తప్పనిసరిగా లబ్ధిదారుల ఇంటి వద్దనే, నిర్దేశిత 300 మీటర్ల పరిధిలో అందించాలని, ప్రతి పంపిణీకి జియో ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. పలువురిని ఒకేచోటకు పిలిచి పంపిణీ చేయడం వల్ల ప్రజల నుంచి ప్రతికూల స్పందన వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి సోమవారం ముఖ్యమంత్రి స్థాయిలో, ప్రతి గురువారం చీఫ్ సెక్రటరీ స్థాయిలో పర్సెప్షన్ సమీక్షలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఫీడ్‌బ్యాక్‌ను రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తోందని, థర్డ్ పార్టీ బృందాలు కూడా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల నుంచి ఎటువంటి లంచాలు ఆశించకుండా పారదర్శకంగా సేవలు అందించాలని, అన్ని ప్రశ్నల్లో 100 శాతం సానుకూల ఫలితాలు సాధించేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. పెన్షన్‌లతో పాటు చెత్త సేకరణ, తాగునీటి నాణ్యత, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై కూడా ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరిస్తున్నట్లు తెలిపారు. వారానికి కనీసం రెండు సార్లు చెత్త సేకరణ జరుగుతోందా?, తాగునీటి నాణ్యత సంతృప్తికరంగా ఉందా?, వీధి దీపాల నిర్వహణ సక్రమంగా ఉందా? వంటి ప్రశ్నలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులమై ప్రజల కోసం పని చేస్తున్నప్పుడు ప్రజల సంతృప్తి స్థాయి తగ్గిపోతే, వ్యవస్థలో ఎక్కడో లోపం ఉన్నట్టేనని..ఆ లోపాలను సరిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం" అని కలెక్టర్ పేర్కొన్నారు. పర్సెప్షన్ విధానాన్ని ఒత్తిడిగా కాకుండా ప్రజా సేవలను మెరుగుపరచుకునే అవకాశంగా భావించాలని అధికారులను సూచించారు.

## పాణ్యం నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక అవగాహనా సమావేశం విజయవంత






కల్లూరు, మే 26 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న కేసీఆర్ కన్వెన్షన్ హాల్ (హ్యాంగ్ అవుట్) నందు పాణ్యం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ (బ్లా)ల అవగాహనా సమావేశం అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ూ.ఎ.ఖీ (రాజూవఇతిజీశ్రీ ఎనిబివనిబతిలవ ఖీవలతిబతినీని - ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియపై ఈ కీలక సమావేశం జరిగింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో, ూ.ఎ.ఖీ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర గ్రామాలు, వార్డుల స్థాయిలో అత్యంత కీలకమని వివరించారు. ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ వచ్చే నెల 15-06-2026 నుండి 14-07-2026 తేదీ వరకు ఃఒంలకు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు లభించేలా చొరవ చూపాలని, అనర్హులు లేదా తప్పుడు ఓట్లను గుర్తించి నిబంధనల ప్రకారం వాటి తొలగింపు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పార్టీ తరఫున ప్రతి కార్యకర్త సమర్థవంతంగా పనిచేసి, ఓటర్ల జాబితా పూర్తి పారదర్శకంగా ఉండేలా కృషి చేయాలని కాటసాని రామభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి,పాణ్యం నియోజకవర్గం అబ్జర్వర్ గుండంసూర్యప్రకాష్ రెడ్డి మరియు వైఎస్ఆర్సీపి పాణ్యం నియోజకవర్గ నాయకులు,బూతు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ లో వసతులు సౌకర్యవంతంగా ఉండేలా చూస్తాం

కోట :మే 26 (శ్రీ చక్ర) : ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కడప ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాఘవ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కోట మండలంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ను పరిశీలించడానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాఘవ కుమార్,తిరుపతి ఆర్ ఎమ్ జగదీష్ కుమార్,సిటిఎం విశ్వనాథం,సిఎంఈ బాలాజీ, ట్రాఫిక్ ఇంచార్జ్ అధికారులు విచ్చేశారు.అదేవిధంగా ప్రయాణికులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా బస్టాండ్ ను సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోవాలని ట్రాఫిక్ ఇన్చార్జిలకు తెలియజేశారు. అదేవిధంగా ప్రయాణికులకు ఎండ తీవ్రతకు దాహార్తిని తీర్చడానికి నీటి సదుపాయం ఏర్పాటు చేశామన్నారు.ఆర్టీసీ పరిధిలో ఉన్న దుకాణాల్లో ఎమ్మార్పీ రేటుకే అమ్మాలని,ఒకవేళ అదనంగా అమ్మితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాఘవ కుమార్,తిరుపతి ఆర్ ఎమ్ జగదీష్ కుమార్,సిటిఎం విశ్వనాథం,సీఎంఈ బాలాజీ, ట్రాఫిక్ ఇంచార్జి అధికారులు సుబ్రహ్మణ్యం రాజు,ఆర్టీసీ సిబ్బంది కరుణాకర్,పాల్గొన్నారు.



## అలరించిన హరికథా మరియు సంగీత కార్యక్రమం



సంజామల, మే 26 (శ్రీచక్ర): సంజామల మండలం, పేరుసోముల గ్రామంలో వెలసిన సుప్రసిద్ధ శ్రీ విష్ణుకంటి క్షేత్రం 16వ వార్షికోత్సవాలలో భాగంగా రెండవరోజు తిరుమల తిరుపతి దేవస్థానములు అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు వై. రమేశ్ బాగవతార్ చే హరికథా, పి. వి. రమణమూర్తిచే సంగీత కార్యక్రమం నిర్వహించారు. సహకార వాయిద్యాలుగా యం. బాలస్వామి కీబోర్డు, పి. ఆనంద్ బాబు తబలా సహకారం అందించారు. అంతకుముందు ఇస్కాన్ ధర్మ ప్రచారకులు శ్రీనిత్యతృప్తదాస్ స్వామిచే భగవద్గీత ప్రవచనం, నంద్యాల భక్తబృందంచే విష్ణు సహస్రనామ పారాయణం, అన్నకూటోత్సవం తదితర కార్యక్రమాలు పీఠాధిపతి శ్రీ రామ్మోహన్ స్వామి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డితో పాటు స్వామివారి శిష్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



పంచ్ ప్రభాకర్ పై క్రిమినల్ కేసులు పెట్టాలి

**ధమ్ము ధైర్యం ఉంటే పంచ్ ప్రభాకర్ ఇండియాకి వస్తే ఆర్య వైశ్యులు రోడ్ల వెంట తన్నుకుంటూ పోతారు**

**ఆర్యవైశ్య మహాసభ చైర్మెన్,రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్**



కర్నూలు, మే 26 (శ్రీచక్ర): పాలిటిక్స్ లో విమర్శలు ప్రతి విమర్శలు కామన్ ని ×ఆర్యవైశ్య మహాసభ చైర్మెన్,రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. పంచ్ ప్రభాకర్ ఆర్య వైశ్య కమ్యునిటిపై తీవ్ర విమర్శలు చేశారు. రాయలసీమలో మీసాలు తిప్పుకుని తిరిగిన నాయకులే మీసాలు దించుకొని నా దగ్గరకు వచ్చారని అన్నాను. మంగళవారం మౌర్య హోటల్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో టిజి వెంకటేష్ మాట్లాడారు. కానీ రెడ్డి జాతి కమ్యునిటిని అన్నానని పంచ్ ప్రభాకర్ అనడం మూర్ఖత్వం అన్నారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి నా గురించి ఎంతో గొప్పగా మాట్లాడారు. ఆ విషయాలే నేను మాట్లాడాను. పంచ్ ప్రభాకర్ వల్ల ఆయనకు సపోర్ట్ చేసే పార్టీలకు కొన్ని కులాలు దూరమయ్యాయి. ధమ్ము ధైర్యం ఉంటే పంచ్ ప్రభాకర్ ఇండియాకి వస్తే ఆర్య వైశ్యులు రోడ్ల వెంట తన్నుకుంటూ పోతున్నారు పంచ్ ప్రభాకర్ ఏదో ఒక రోజు ఇండియాకు వస్తారు. ఆ రోజు నీకథ ఎంటో తేలుస్తాం. పంచ్ ప్రభాకర్ పై క్రిమినల్ కేసులు పెట్టాలి. రాజ్యాంగం ప్రకారం మా కులానికి హక్కులు లేవు. ఓసీలలో వీకేస్ట్ కమ్యునిటి మాది. ఇక నుంచి మా హక్కుల కోసం హక్కుల పోరాట సమితి ద్వారా పోరాడుతాం. పంచ్ ప్రభాకర్ ను కటకటాల్లోకి వెళ్లేంత వరకు మా ఆర్యవైశ్య సమాజం నిద్రపోదు. పంచ్ ప్రభాకర్ రెడ్డిపై జిల్లాల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం. కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు పంచ్ ప్రభాకర్ శకునిలా మారాడు. గత ప్రభుత్వంలో ఆర్యవైశ్యులపై విపరీతంగా దాడులు పెరిగాయి.ఇటీవలే కల్యాణదుర్గం, అనంతపురం జిల్లాలో ఆర్యవైశ్యులపై దాడులు జరిగాయి. ఆర్య వైశ్య సమాజంపై దాడులు జరుగ కుండా రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు

దివ్యాంగ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ : శ్రీసిటీ ఎండీ



శ్రీసిటీ, మే 26(శ్రీచక్ర):దివ్యాంగ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని శ్రీసిటీలో త్వరలో ప్రారంభించనున్నట్లు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తెలిపారు. విజయవాడలో ఈ నెల 25న నిర్వహించిన ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్?2026లో ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో ఈ మేరకు శ్రీసిటీ ఎండీ అవగాహన ఒప్పందం (మౌ)పై సంతకం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. గ్రోత్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దివ్యాంగ యువతకు వ్యవస్థాపక శిక్షణ అందించేందుకు శ్రీసిటీ చొరవను అభినందించారు. సమర్థవంతమైన ప్రణాళిక, పనితీరు, నిరంతర కృషి వల్లే శ్రీసిటీ దేశంలోని అగ్రశ్రేణి పారిశ్రామిక పార్కులలో ఒకటిగా ఎదిగిందని ప్రశంసించారు. పారిశ్రామిక రంగ అభివృద్ధికి మరిన్ని ప్రైవేట్ సంస్థలు ముందుకు రావాల్సిన అవసరాన్ని శ్రీసిటీ ప్రయాణం, అనుభవం స్పష్టం చేస్తోందన్నారు. డా. రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ, శ్రీసిటీ ఎప్పుడూ సమగ్ర అభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తోంది. దివ్యాంగ యువతకు వ్యవస్థాపక శిక్షణ, ఇతర నైపుణ్యాలు అందించడం ద్వారా వారికి స్వయం ఉపాధి మార్గాలను సృష్టించడమే కాకుండా, సామాజిక సమానత్వం మరియు పారిశ్రామిక పురోగతిపట్ల మా కట్టుబాటును మరింత బలపరుస్తున్నాం అని తెలిపారు. ? ఒక వ్యాపారవేత్త" లక్ష్యానికి అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్‌లో 1 కోటి మంది వ్యాపారవేత్తలను తయారు చేయాలనే సంకల్పానికి దివ్యాంగ యువత శిక్షణ కార్యక్రమం తోడ్పాటు అందించనుందని ఆయన పేర్కొన్నారు.

పుచ్చలపల్లి లో రీ సర్వే పనులు పరిశీలన

కోట :మే 26 (శ్రీ చక్ర) : కోట మండలంలోని పుచ్చలపల్లి గ్రామంలో రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు ఆధ్వర్యంలో రెవెన్యూ,సర్వే అధికారులు సర్వే పనులను చేపట్టారు.ఈ పనులను తాహాసిల్దార్ సక్రమంగా పరిశీలించి రీ సర్వే పనుల్లో భాగంగా ఎలాంటి తేడాలు లేకుండా రైతులకు సక్రమంగా రీ సర్వే చేసి వారి వారి భూములను సరి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా పుచ్చలపల్లి గ్రామంలోని పలువురు రైతులతో తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో కృష్ణయ్య మండల సర్వేయర్ సుమలత, విలేజ్ సర్వేయర్,గ్రామ రైతులు ఉన్నారు.



పద్మశాలి విద్యార్థిని,విద్యార్థుల ప్రతిభకు పట్టాభిషేకంతోపాటు, పురస్కారాలను అందజేసిన పద్మశాలి సంఘం అధ్యక్షులు,





ఎమ్మిగనూరు, మే, 26( శ్రీ చక్ర) :-ఉమ్మడి కర్నూలు జిల్లా పద్మశాలి సంఘం ప్రతిభ గల పట్టాభిషేకం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. నంద్యాల పట్టణంలోని శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి దేవాలయ కళ్యాణమండపం నందు కర్నూలు జిల్లా పద్మశాలి సంఘంఅధ్యక్షులు భీమనపల్లి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, ఉపాధ్యక్షులు వర్ధినరసింహులు, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం,గుత్తికొండ ధనుంజయ రావు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రాయలసీమ ప్రాంతీయ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొంకతి లక్ష్మినారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు భీమనపల్లె వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతిభకు పట్టాభిషేకం పురస్కారాలను గత ఐదు సంవత్సరముల నుంచి అందజేస్తున్నామని తెలిపారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మరియు ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థులకు మొదటి బహుమతి పదివేల రూపాయలు, రెండవ బహుమతి 7500, మూడో బహుమతి 5000 రూపాయలు మరియు కన్సోలేషన్ బహుమతులను ప్రతి విద్యార్థిని విద్యార్థులకు 2000 రూపాయలు ప్రోత్సాహక బహుమతితో పాటు,ప్రశంసా పత్రం మెమొంటోలు ఇవ్వడం జరిగినది. 140 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ప్రశంసా పత్రములను అందజేశారు. అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అలాగే గుత్తికొండ ధనుంజయ రావు మాట్లాడుతూ మన పద్మశాలి విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి ఐఏఎస్ లు, ఐపీఎస్ లు సాధించాలని కోరారు. పద్మశాలిలందరూ రాజకీయంగా ఎదగాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొంకతి లక్ష్మినారాయణ, పుత్తరామకృష్ణ, గాజుల శంకర్,చెన్నా వెంకటేశ్వర్లు, జివి. రామయ్య, సప్ప మణికంఠ, చెన్నా శ్రీనివాసులు,కోట బాల వెంకటసుబ్బయ్య, గాజుల వేణుగోపాల్ ,సతీష్ ,జోరు బండి శ్యామల,గుర్రం కృష్ణవేణి బాంధవులు, మహిళ లు, మరియు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే ఉన్నతమైన విద్యవివరించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం





వరదయ్యపాలెం మే 26(శ్రీ చక్ర) నాగలాపురం లో అట్టహాసంగా బడి పిలుస్తోంది అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రశంసప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.మంగళవారం ఉదయం నాగలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బడి పిలుస్తోంది కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉండటం వల్ల వారు బోధించే విద్య శ్రేష్టమైనదిగా ఉంటోందని ఎమ్మెల్యే అభివర్ణించారు.అలాగే విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పాఠ్యపుస్తకాలు, ఆట వస్తువులు వంటి అనేక రకాల సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని ఎమ్మెల్యే వివరించారు. తల్లికి వందనం పేరిట ప్రతి పేద విద్యార్థికి ప్రభుత్వం ఏటా ?15 వేలు చొప్పున అందించి ఆర్థికంగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఇన్ని అవకాశాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దాలని తల్లిదండ్రులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అనంతరం పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రం అందించి ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. తదుపరి బడి పిలుస్తుంది వాహనాన్ని ఎమ్మెల్యే పచ్చజెండా ఊపి ప్రారంభించి ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ బడులలో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, ఎంఇఓ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

చిత్తూరు జెడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు వరదయ్యపాలెంలో ఆకస్మిక తనిఖీ.త్రాగునీటి సమస్యలు లేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి.



వరదయ్యపాలెం, మే 26:(శ్రీ చక్ర)చిత్తూరు జిల్లా పరిషత్ సీఈఓ రవికుమార్ నాయుడు మంగళవారం వరదయ్యపాలెం మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండలం లోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సదుపాయాలపై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని ఎంపీడీఓ కార్యాలయ అధికారులకు సూచించారు. మోటార్ల మరమ్మత్తులు ఎప్పటికప్పుడు చేపట్టడంతో పాటు హ్యాండ్ పంపుల రిపేర్లకు అవసరమైన స్పేర్ పార్ట్స్‌ను మండల పరిషత్ నిధులతో కొనుగోలు చేసి త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం వెలుగు కార్యాలయ భవనాన్ని పరిశీలించిన ఆయన, ఏపీఎం స్వర్ణలత విజ్ఞప్తి మేరకు పాడైన ఫ్లోరింగ్ మరమ్మత్తులకు వీలైనంత త్వరగా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.స్వచ్ఛ రథాన్ని తనిఖీ చేసిన సీఈఓ, పారిశుధ్య నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ప్రధాన రహదారుల ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను గమనించి, చెత్తను తగులబెట్టవద్దని స్పష్టం చేశారు. వెంటనే చెత్తను తొలగించి, వ్యర్థాలను సంపదగా మార్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయమ్మ, పరిపాలన అధికారి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ (పీఆర్), డిప్యూటీ ఎంపీడీఓ (మండల స్వర్ణ గ్రామ అధికారి) బసిరెడ్డి, ఏపీఓ గణేష్, ఇరిగేషన్ ఏఈ బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నీలిమ, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పక్వానికి వచ్చిన తోతపురి కాయలకే మార్కెట్లో మంచి ధరరైతులు తొందరపడవద్దు : ఉద్యాన వన అధికారిణి రాధారాణి



సత్యవేడు, మే 26 :(శ్రీ చక్ర)సత్యవేడు నియోజకవర్గ పరిధిలో తోతపురి మామిడి సాగు విస్తృతంగా జరుగుతున్న నేపథ్యంలో రైతులు పక్వానికి వచ్చిన కాయలను మాత్రమే కోయాలని ఉద్యాన వన శాఖ అధికారిణి రాధారాణి సూచించారు. తోతపురి కాయలను రెండు నుంచి మూడు దఫాలుగా కోయడం ద్వారా గుజ్జు పరిశ్రమలు మరియు మార్కెట్లలో మెరుగైన ధరలు పొందే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు.పక్వానికి రాని కాయలను ముందుగానే కోయడం వలన రైతులకు ఆర్థిక నష్టం కలగడమే కాకుండా, గుజ్జు నాణ్యత కూడా తగ్గే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం మార్కెట్లో నాణ్యమైన తోతపురి కాయలకు డిమాండ్ ఉన్నందున రైతులు ఓర్పుతో వ్యవహరించాలని సూచించారు.ఆగస్టు మొదటి వారం వరకు తోతపురి కాయలను గుజ్జు పరిశ్రమలకు మరియు వివిధ మార్కెట్లకు తరలించే అవకాశం ఉందని, అందువల్ల రైతులు తొందరపడి తక్కువ ధరలకు విక్రయించవద్దని కోరారు. మధ్యవర్తులు లేదా వ్యాపారులు తక్కువ ధరలకు కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తే రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పర్యవేక్షణ కొనసాగిస్తోందని, తక్కువ ధరలకు కాయలను కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.తోతపురి సాగు రైతులు పంట కోత, నిల్వ, రవాణా మరియు మార్కెటింగ్ అంశాలపై సందేహాలు ఉంటే సంబంధిత రైతు సేవా కేంద్రాలు లేదా మండల ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని రాధారాణి సూచించారు.వ్యవసాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం, పక్వానికి వచ్చిన కాయల కోత ద్వారా రైతులకు అధిక ఆదాయం లభించడంతో పాటు పరిశ్రమలకు నాణ్యమైన ముడి సరుకు అందే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

నేటి మహానాడు కోసం కోట పట్టణంలో శరవేగంగా ఏర్పాట్లు సిద్ధం..,

**క్లస్టర్ 8 కు సంబధించి కోట షాదీ మంజిల్ లో ఏర్పాట్లు...,**

**క్లస్టర్ 8 ఇంచార్జి పాదర్తి కోటేశ్వరరెడ్డి, క్లస్టర్ 9 ఇంచార్జి మద్దాలి ఆధ్వర్యంలో సర్వోత్తమరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు..,తిరుపతి పార్లమెంట్ టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలిల్ అహ్మద్, మండలాధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ అన్న దాన కార్యక్రమం..,**

కోట :మే 26 (శ్రీ చక్ర):టిడిపి మహానాడుకు సర్వం సిద్ధమైంది. గూడూరు నియోజకవర్గం కోట మండలంలోని కోట పట్టణంలో క్లస్టర్ 8 కీ వేదికగా షాదీ మంజిల్, క్లస్టర్ 9 వేదికగా ఏ ఎన్ ఆర్ కళ్యాణ మండపం ఈ వేడుకలకు వేదికైంది. బుధవారం నుంచి గురువారం వరకు రెండు రోజులు నిర్వహించనున్న మహానాడు కార్యక్రమం 8.30 గంటల సమయంలో ప్రతినిధుల సభతో మొదలుకుని, పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా కార్యకర్తకు పెద్దపీట వేస్తున్నామనే పేరుతో రూపొందించిన ఆరు సూత్రాల ప్రశ్నావళి ఆవిష్కరణపై లోతైన చర్చ, మరుసటిరోజు భారీ బహిరంగ సభ నిర్వహణతో కార్యక్రమం ముగియనుంది.మొదటిరోజు బుధవారం ప్రతినిధుల సభ ప్రారంభం సందర్భంగా టీడీపీ ముఖ్య నాయుకులు వేదికపై చేరుకుని పార్టీ జెండాను ఆవిష్కరిస్తారు. అనంతరం టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కీ.శే ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తారు. నారా లోకేష్ రూపొందించిన ఆరు సూత్రాల ప్రశ్నావళిపై చర్చ నిర్వహించనున్నారు. మధ్యాహ్నంతరం ఆరు సూత్రాల్లో కీలకమైన కార్యకర్తే అధినేత,యువగళం సూత్రాలపై లోతుగా చర్చించనున్నారు.రెండవ రోజు ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఘన నివాళి అర్పించనున్నారు.అనంతరం తెలుగుజాతి-విశ్వ విఖ్యాతి, స్త్రీశక్తి, సామాజిక న్యాయం,పేదల ప్రగతి అన్నదాతల అవస్థలపై చర్చించి 14 తీర్మానాలు చేయనున్నట్లు తెలుస్తోంది.కోట పట్టణంలోని క్లస్టర్ 8 కీ సంబంధించి షాదీ మంజిల్ లో క్లస్టర్ ఇంచార్జి పాదర్తి కోటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు. అదేవిధంగా క్లస్టర్ 9 కీ సంబంధించి ఏ ఎన్ ఆర్ కల్యాణ మండలంలో క్లస్టర్ ఇంచార్జి మద్దాలి సర్వోత్తమ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు. మహానాడు కో - కన్వీనర్లు షేక్ జలిల్ అహ్మద్, చిల్లకూరు దశ రథ రామిరెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి లు పనులు పరివేక్షణ చేస్తున్నారు.హైబ్రిడ్ పద్ధతిలో డిజిటిల్ మహానాడు కార్యక్రమం కోట లోని క్లస్టర్ 9 లో గురువారం చివరి రోజు నాడు ఎన్ టి ఆర్ జయంతి సందర్బంగా తిరుపతి పార్లమెంట్ టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలిల్ అహ్మద్ దాతృత్వంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అదేవిధంగా క్లస్టర్ 8 కీ సంబంధించి షాదీ మంజిల్ లో గొప్ప సినీ పాటల కచ్చేరి కార్యక్రమం నిర్వహిస్తున్నారు.కోట పట్టణంలో రెండు రోజులు జరిగే మహానాడు కార్యక్రమం కు క్లస్టర్ 8 షాదీ మంజిల్, క్లస్టర్ 9 ఏ ఎన్ ఆర్ కళ్యాణ మండపంలోని టీడీపీ నాయుకులు, కార్యకర్తలకు 2 రోజులు పాటు టీడీపీ మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. మహానాడు కు టీడీపీ ముఖ్య నాయుకులు శ్రమిస్తున్నారు. మహానాడుకు కోట పసుపు మయం కానుంది.



# జగన్ సెల్ఫ్ గోల్ చేసుకున్నారా..



విజయవాడ మే 26  వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్లు , ఆయన అనుసరిస్తున్న రాజకీయ వ్యూహాలపై ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఆయన ఎంచుకుంటున్న అంశాలు, అవి రివర్స్ అవుతున్న తీరుపై రాజకీయ విశ్లేషకులు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వైఎస్ జగన్ ప్రెస్ మీట్లలో తరచుగా ఎదురవుతున్న ప్రధాన సమస్య  సందర్భోచితం కాని వ్యాఖ్యలు . ఏదైనా ఒక ప్రజా సమస్యపై మాట్లాడాలని భావించినప్పుడు, అనూహ్యంగా ఆయన గతం వైపు లేదా కుటుంబ చరిత్ర వైపు వెళ్తున్నారు. ఇటీవల ఆయన తన తాత రాజారెడ్డి, బాబాయ్ వివేకా హత్యల గురించి ప్రస్తావించడం రాజకీయంగా టీడీపీకి పెద్ద అస్త్రంగా మారింది. అసలు చర్చను పక్కదారి పట్టించి, కడప ఫ్యాక్షన్ చరిత్రను ప్రజల్లోకి మళ్ళీ తీసుకెళ్ళేలా ఆయన వ్యాఖ్యలు ఉంటున్నాయి. ఇది ఆయనకు తెలియకుండా జరుగుతున్న ఫ్లో కాదని, భావోద్వేగంతో సానుభూతి పొందే ప్రయత్నమని కొందరు భావిస్తున్నప్పటికీ, అది అంతిమంగా విపక్షాలకు అనుకూలంగా మారుతోంది.జగన్ ఎప్పుడైతే ఫ్యాక్షన్ లేదా హత్యల ప్రస్తావన తెస్తున్నారో, అప్పుడే టీడీపీ నాయకులు పక్కా ప్రణాళికతో పాత రికార్డులను, నాటి పత్రికల క్లిప్పింగులను సోషల్ మీడియాలో వదులుతున్నారు. జగన్ ఒక పాయింట్ మాట్లాడితే, టీడీపీ నేతలు పది పాత విషయాలను బయటకు తీస్తున్నారు. దీనివల్ల జగన్ చెప్పాలనుకున్న ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యం పక్కకు పోయి, పాత నేరాల చరిత్రపైనే చర్చ సాగుతోంది. ఇది వైఎస్సార్సీపీకి వ్యూహాత్మక తప్పిదమనే చెప్పాలి.ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై పోరాటం చేయాలంటే నిత్యావసర ధరలు, నిరుద్యోగం, లేదా అభివృద్ధి పనుల్లో జాప్యం వంటి అంశాలను ఎంచుకోవాలి. కానీ, వైసీపీ తరచుగా వ్యక్తిగత దూషణలు లేదా గతంలో జరిగిన సంఘటనల చుట్టూనే తిరుగుతోంది. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గట్టిగా వినిపించడంలో వైసీపీ విఫలమవుతోంది. దీనివల్ల ప్రభుత్వ వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో ఆ పార్టీ వెనుకబడుతోంది. జగన్ ప్రెస్ మీట్ తర్వాత నెరేటివ్ సెట్ చేయడంలో సోషల్ మీడియా వింగ్ విఫలమవుతోందన్న అభిప్రాయం వినిపిస్తోంది.  ఆయన ప్రసంగంలోని పాజిటివ్ పాయింట్స్ కంటే, ఆయన మాట్లాడిన వివాదాస్పద వ్యాఖ్యలే హైలైట్ అవుతున్నాయి. మెయిన్ స్ట్రీమ్ మీడియా కూడా ఈ వివాదాస్పద వ్యాఖ్యలనే ప్రధాన వార్తలుగా ఇస్తుండటంతో, సామాన్య ప్రజల్లో జగన్ ఇంకా పాత గొడవల్లోనే ఉన్నారనే భావన కలుగుతోంది. ఇది పార్టీ ఇమేజ్‌ను మరింత దెబ్బతీస్తోంది. జగన్ తన సహజ ధోరణిలో మాట్లాడుతూ భావోద్వేగానికి గురవుతున్నారు. అయితే, సలహాదారులు ఆయనకు సరైన ఇన్పుట్స్ ఇవ్వకపోవడం లేదా ఆయన ఎవరి మాట వినకపోవడం వల్ల ఈ తప్పిదాలు జరుగుతున్నాయి. తనను తాను రక్షించుకునే క్రమంలో ఆయన చేస్తున్న వ్యాఖ్యలు, ప్రత్యర్థులకు దాడి చేయడానికి అవకాశాన్ని ఇస్తున్నాయని వైసీపీ క్యాడర్ భావిస్తోంది. వైసీపీ ఇలాంటి సమయంలో తన వ్యూహాన్ని మార్చుకోవాల్సి ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. గతాన్ని తవ్వడం మానేసి, వర్తమానంలో ప్రజలకు ఏం అవసరమో ఆ సమస్యలపై మాత్రమే ఫోకస్ చేయాలి. ఒక క్రమపద్ధతిలో, డేటాతో కూడిన విమర్శలు చేస్తేనే ప్రభుత్వ వ్యతిరేకతను పట్టుకోగలరు. లేదంటే ప్రతి ప్రెస్ మీట్ ప్రత్యర్థులకు ఒక పండుగలా మారి, వైసీపీని మరింత రక్షణలో పడేస్తుందన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది.

## వర్మ చుట్టూ పెరుగుతున్న టీడీపీ మద్దతు..

కాకినాడ, మే 26  (న్యూస్ పల్స్)పిఠాపురం  రాజకీయాల్లో మరోసారి ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. టీడీపీ  నేత పిఠాపురం వర్మ అలియాస్ ఎస్వీఎస్ఎన్ వర్మ పేరు ఇప్పుడు మళ్లీ చర్చనీయాంశంగా మారింది. 2024 ఎన్నికల సమయంలో ఆయనకు ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడం అప్పట్లో పెద్ద రాజకీయ చర్చకు దారితీసింది. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్  పిఠాపురం నుంచి పోటీ చేయాలని నిర్ణయించడంతో వర్మకు టికెట్ అవకాశాలు ముగిశాయి.అప్పుడు పార్టీ పెద్దలు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని వర్మ అనుచరులు భావించారు. అయితే ఆ హామీ అమలు కాలేదని వారు ఇప్పుడు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో వర్మకు ఉన్న నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు కూడా తొలగించడంతో ఆయన వర్గం మరింత నిరాశకు గురైంది. ఆ పరిణామాల తర్వాత వర్మ కాకినాడ  కు వెళ్లి అక్కడే ఉంటున్నారు.అయితే రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటారని అనుకున్న సమయంలో కొత్త పరిణామాలు కనిపిస్తున్నాయి. పిఠాపురం ప్రాంతానికి చెందిన టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాకినాడలోని వర్మ నివాసానికి వెళ్లడం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. గ్రామ స్థాయి నాయకుల నుంచి కీలక నేతల వరకు చాలామంది ఆయనను కలిసి మద్దతు ప్రకటిస్తున్నారని సమాచారం.పిఠాపురం పరిధిలోని పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు వర్మకు ధైర్యం చెబుతూ ఆయన ఇంకా తమ నాయకుడేనని చెబుతున్నారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కొందరు నేతలు నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితులను కూడా ఆయనకు వివరిస్తున్నారని అంటున్నారు. దీంతో వర్మ పరోక్షంగా అయినా పిఠాపురం రాజకీయాలపై దృష్టి కొనసాగిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇదే అంశం ఇప్పుడు జనసేన వర్గాల్లో అసహనానికి కారణమైందని సమాచారం. ఇంచార్జి బాధ్యతలు లేని పరిస్థితిలో కూడా వర్మ నియోజకవర్గ రాజకీయాల్లో చురుకుగా వ్యవహరించడం సరైన విధానం కాదని కొందరు జనసేన నాయకులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. కూటమి ధర్మానికి ఇది విరుద్ధమని కూడా వారు వ్యాఖ్యానిస్తున్నారట.అయితే తనను కలవడానికి వచ్చే నాయకులను తాను ఆపలేనని వర్మ చెబుతున్నట్లు సమాచారం. తమ పార్టీ కార్యకర్తలు అభిమానంతో వస్తుంటే వారిని నిరాకరించడం ఎలా సాధ్యమవుతుందని ఆయన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు ప్రచారం సాగుతోంది. పార్టీ క్యాడర్ తనతోనే ఉందని ఆయన వర్గం కూడా ధీమా వ్యక్తం చేస్తోంది.ఇప్పటికే కాకినాడలో వర్మను కలిసేందుకు వస్తున్న నాయకుల సంఖ్య పెరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలపై టీడీపీ అధిష్టానం ఎలా స్పందిస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మరోవైపు జనసేన వర్గాలు మాత్రం ఈ వ్యవహారంపై అసంతృప్తితో ఉన్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# పవన్ మార్క్ యాక్షన్ షురూ



రాజమండ్రి మే 26  అనారోగ్యం నుంచి కోలుకున్న తర్వాత ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మళ్లీ యాక్టివ్ అయ్యారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకోవడం లేదు, నేతలపై వస్తున్న ఆరోపణలపై రియాక్ట్ కావడం లేదు అంటూ వస్తున్న విమర్శలకు చెక్ పెట్టే ప్రయత్నం గట్టిగానే చేసారు పవన్. అలాగే జనసేన ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కూడా టైం కేటాయిస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన లైంగిక దోపిడీ ఆరోపణల వివాదం లో రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే  అరవ శ్రీధర్ ను తన వద్దకు పిలిపించుకున్న పవన్ కళ్యాణ్ చెడా మడా క్లాస్ పీకారని సమాచారం. శ్రీధర్ తనపై లైంగిక దోపిడీకి పాల్పడ్డారని  ఒక మహిళా ఉద్యోగి చేసిన ఆరోపణలు తీవ్ర సంచలనం సృష్టించాయి. ఆమె వరుసగా కొన్ని వీడియోలు రిలీజ్ చేసి పవన్ కళ్యాణ్ తనకు న్యాయం చేయాలంటూ  డిమాండ్ చేశారు. దీనిపై పవన్ కళ్యాణ్ కూడా ఎందుకు సైలెంట్ గా ఉంటున్నారు అంటూ  విపక్షాలు కూడా దాన్ని రాజకీయం చేసే ప్రయత్నం చేసాయి. దీనిపై అన్ని నివేదికలు చెప్పించుకున్న తర్వాత శ్రీధర్ ని పిలిపించుకున్న పవన్ ఆయన వివరణ తీసుకున్నారు. నైతిక పరమైన అంశాల్లో  ఇలాంటి ఆరోపణ వస్తే సహించేది లేదంటూ  గట్టిగా చెప్పడం తో శ్రీధర్ తన విప్ పదవికి రాజీనామా చేశారు ఇక పోలవరం ఎమ్మెల్యే బాలరాజు సైతం  ఆ మధ్య చంద్రబాబు పై కొన్ని వ్యాఖ్యలు చేశారు. దీనిపై కూడా సీరియస్ అయిన పవన్ కళ్యాణ్ తన ఆఫీస్ లో బాలరాజు కి క్లాస్ పీకారు. కూటమి ప్రతిష్టను దెబ్బతీసే ఎలాంటి వ్యాఖ్యలు బహిరంగంగా చేయొద్దు అంటూ  ఏవైనా విషయాలు ఉంటే పార్టీలోనే చర్చించాలి తప్ప లేనిపోని వివాదాలు సృష్టించొద్దని  గట్టిగా చెప్పారు. చిర్రి బాలరాజు పై వస్తున్న ఆరోపణలకు నాలుగు వారాల్లో సమాధానం చెప్పాలంటూ టైం ఇచ్చారు. గోదావరి జిల్లాలో వరుస పర్యటనలు మొదలుపెట్టారు పవన్. గోదావరి ప్రాంతంలో పవన్ కళ్యాణ్ కు జనసేనకు ఉన్న పట్టు చాలా ముఖ్యమైనది. స్థానికంగా ఉన్న నాయకుల్లోనూ కార్యకర్తల్లోనూ జోష్ నింపడానికి పవన్ ఈ పర్యటన ఉపయోగించుకోబోతున్నారు. అలాగే పుష్కరాల పనులు నేపథ్యంలో రాజమండ్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్వయంగా పరీక్షిస్తున్నారు. గత ఎన్నికల్లో కేవలం 24 సీట్లు పోటీ చేసిన జనసేనను రాబోయే ఎన్నికల్లో మరిన్ని ఎక్కువ సీట్లు కు పెంచేలా వ్యూహం అయితే రెడీ చేస్తున్నారు జనసేనాని. వచ్చే ఎన్నికల్లోనూ కూటమి కలిసే పోటీ చేస్తుంది అని ఇప్పటికే పలుమార్లు హింట్ ఇచ్చారు పవన్. అయితే దీనిపై జనసేన క్షేత్రస్థాయి అభిమానుల్లో అసంతృప్తి ఉన్నమాట వాస్తవం అని పవన్ వరకూ నివేదికలు వెళ్లాయి. వాటిని దృష్టిలో పెట్టుకునే యువకులను, తనకున్న అభిమానులను, గ్రౌండ్ లెవెల్ కార్యకర్తలను సంతృప్తిపరిచేలా పవన్ కళ్యాణ్  తన పర్యటనలు రెడీ చేస్తున్నారు. అందుకే ఒకవైపు ఇలాంటి టూర్స్ వేస్తూనే మరోవైపు పార్టీలో ఆరోపణలు, వివాదాలు ఎదుర్కొంటున్న నాయకులకు క్లాసులు పీకుతూ పార్టీని రిపేర్ చేసే పనిలో పడ్డారు జనసేనాని.విపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వాన్ని కామెంట్ చేయడం ఈజీయే కానీ ఎంత వద్దన్నా అధికారంలో ఉన్నప్పుడు ప్రజల్లో ఎంతో కొంత అసంతృప్తి అయితే ఉంటుంది. అందుకే కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని పవన్ తన పార్టీపై ప్రజల్లో భరోసా కల్పించే ప్రయత్నంలో పడ్డారని విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు.

## కార్మికులకు నైపుణ్య శిక్షణ

విజయవాడ మే 26  (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాణంలో వెన్నెముకలా నిలిచే సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో విప్లవాత్మక అడుగులు వేసింది. కుదేలైన నిర్మాణ రంగాన్ని, కార్మిక వ్యవస్థలను ముఖ్యమంత్రి చంద్రబాబు తన దార్శనికతతో పునరుద్ధరించారు. కార్మికులకు నైపుణ్య శిక్షణ  ఇప్పించడంతో పాటు, సమాజంలో వారి గౌరవాన్ని పెంచేలా లేబర్ అడ్డాల నిర్మాణం, వైద్య సంరక్షణ కోసం సరికొత్త ఈఎస్ఐ ఆసుపత్రుల ఏర్పాటు వంటి చర్యలతో కూటమి ప్రభుత్వం కార్మికులకు కొండంత అండగా నిలిచింది.ఉపాధి కోసం కూడళ్లలో ఎండనక, వాననక నిలబడే దినసరి కూలీల కష్టాలకు పరిష్కా రంగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు వంటి నగరాలతో పాటు ఉమ్మడి జిల్లాల కేంద్రాల్లో ఆధునిక లేబర్ అమెనిటీస్ సెంటర్స్ (లేబర్ అడ్డాల) ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ కేంద్రాల ద్వారా కార్మికులకు స్వచ్ఛమైన తాగునీరు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లతో పాటు ఉద్యోగ సమాచారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను అందిస్తున్నారు. పని లేని సమయాల్లో కార్మికులకు అనుభవంతో పాటు టెక్నాలజీని జోడించి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ రూపొందించారు.

రాష్ట్రంలోని 88 లక్షల మంది అసంఘటిత కార్మికుల ం, అందులోని 18 లక్షల భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు ధీమా కల్పిస్తూ గతంలో నిలిచిపోయిన పథకాలను ప్రభుత్వం పునరుద్ధరించింది. ప్రస్తుతం కార్మిక కుటుంబాలకు ప్రసూతి సహాయం కింద రూ. 20 వేలు, వివాహ కానుకగా రూ. 40 వేలు, సహజ లేదా ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ. 20 వేల తక్షణ సహాయంతో పాటు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 60 వేలు అందిస్తూ ఉచిత వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు .పారదర్శకత, భద్రత సూత్రాలతో ఫ్యాక్టరీల శాఖను బలోపేతం చేసిన ప్రభుత్వం, నిబంధనలు ఉల్లంఘించిన 23 ఫ్యాక్టరీలపై కఠిన చర్యలు తీసుకుంది. కార్మికుల ప్రాణ రక్షణ కోసం సేఫ్టీ అలర్ట్, ఇన్సిడెంట్ అలర్ట్ వంటి కార్యక్రమాలు ప్రారంభించింది. జేఎన్టీయూ, ఎస్వీయూ వంటి ప్రతిష్టాత్మక యూనివర్శిటీలతో ఒప్పందాలు కుదుర్చుకుని, 360 పరిశ్రమల్లో థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్లు, వందలాది మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా పారిశ్రామిక భద్రతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచింది.రాష్ట్రంలోని 15 లక్షల మంది ఇన్సూర్డ్ పర్సన్స్ ఆరోగ్య రక్షణే ధ్యేయంగా భీమా వైద్య సేవల శాఖను ప్రభుత్వం ఆధునీకరిం చింది. అచ్యుతాపురంలో కొత్త ఈఎస్ఐ ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు తిరుపతి, గుంటూరు, కర్నూలు, శ్రీసిటీ, నెల్లూరు ప్రాంతాలలో ఆసుపత్రుల విస్తరణకు భూములు కేటాయించారు. విశాఖపట్నంలో ఇఎస్ఐ మెడికల్ కాలేజీ, అమరా వతిలో 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.వంటి మొబైల్ యాప్‌ల ద్వారా ఔషధాల పంపిణీలో పూర్తి పారదర్శకతను తీసుకువస్తూ కార్మికుల ప్రాణాలకు, ఆరోగ్యానికి ధోకా లేకుండా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా సాగించింది.

# రాజ్ కసిరెడ్డితో టీడీపీ ఎంపీ బిజినెస్

విజయవాడ, మే 26  (న్యూస్ పల్స్)రాజ్ కసిరెడ్డి.. ఈ పేరు ఇటీవల కాలంలో ఏపీ రాజకీయాల్లో మార్మోగిన విషయం తెలిసిందే. వైసీపీ హయాంలో లిక్కర్ కుంభకోణానికి పాల్పడిన తొలి నిందితుడిగా(ఏ1) రాజ్ కసిరెడ్డిని విచారణాధికారులు పేర్కొన్నారు. నిన్న మొన్నటి వరకు కూడా కసిరెడ్డి విజయవాడ జైల్లోనే ఉన్నారు. ఇటీవల షరతులతో కూడిన బెయిల్ రావడంతో బయటకు వచ్చారు. అయితే.. ఈయనతో టీడీపీ ఎంపీకి సంబంధాలతో పాటు.. వ్యాపార బంధాలుగా ఉండడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. రాజ్ కసిరెడ్డితో కలిసి విజయవాడ ఎంపీ, టీడీపీ నాయకుడు కేశినేని శివనాథ్ వ్యాపారాలు చేసినట్టు స్వయంగా ఎంపీనే చెప్పారు. రాజ్‌కసిరెడ్డికి చెందిన ఇశ్వానీ కంపెనీతో కేశినేని డెవలపర్స్ కలిసి పని చేసినట్టు పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ సంస్థగా ఏర్పడి వ్యాపార భాగస్వామిగా ఉన్నట్టు వివరించారు. తాజాగా ఎంపీ కేశినేని సతీమణికి ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చారు. దీనిపై పెద్ద ఎత్తున మీడియాలో చర్చ రావడంతో ఎంపీ స్పందించారు. కసిరెడ్డితో కలిసి వ్యాపారాలు చేసిన మాట వాస్తవమేనన్నారు. అయితే.. 2022లో లిక్కర్ కుంభకోణం వెలుగు చూశాక.. ఆయనతో దూరం పాటిస్తున్నామన్నారు. ప్రస్తుతం .. తమకు, రాజ్ కసిరెడ్డికి మధ్య ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. అయితే.. తాజాగా వచ్చిన నోటీసులు లిక్కర్‌కు సంబంధించినవిగా జరుగుతున్న ప్రచారాన్ని ఎంపీ తోసిపుచ్చారు. ఈ నోటీసులకు-వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ అక్రమాలకు సంబంధం లేదన్నారు.  గతంలో తాము రాజ్ కసిరెడ్డితో కలిసి వ్యాపారాలు చేసినప్పుడు.. 35 లక్షల రూపాయలకు ఒక ఆర్కిటెక్ట్‌కు బదిలీ చేశామన్నారు. దానికి సంబంధించిన లావాదేవీలపైనే ఈడీ అధికారులు తాజాగా నోటీ సులు ఇచ్చి నట్టు పేర్కొన్నారు. తన భార్య సదరు కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్నట్టు వివరించారు. తాము అక్రమాలు, అన్యాయాలకు దూరంగా ఉంటామని.. ప్రజల సొమ్మును తినే రకం కాదని ఆయన వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.చిన్నితో బంధమేనాపీలో ఇప్పుడు ఓ వార్త పెను సంచలనమే రేపుతోంది. వైసీపీ హయాంలో జరిగిందని భావిస్తున్న లిక్కర్ కుంభకోణంలో ఆ పార్టీ నేతలతో పాటుగా టీడీపీ నేతల హస్తమూ ఉందా? అన్న కోణంలో ఇప్పుడు ఆసక్తికర చర్చలు జరుగుతున్నాయి.విజయవాడ ఎంపీగా కొనసాగుతున్న టీడీపీ నేత కేశినేని శివనాథ్ (కేశినేని చిన్ని) సతీమణి కేశినేని జానకి లక్ష్మికి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నుంచి నోటీసులు అందాయన్న వార్త ఈ వాదనలకు బలం చేకూరుస్తోంది. అయితే తన సతీమణికి ఈడీ నోటీసులు జారీ అయినట్టుగా వస్తున్న వార్తల్లో నిజం లేదని స్వయంగా టీడీపీ ఎంపీ కేశినేని

### లింక్ లు లాగుతున్న అధికారులు

చిన్ని స్పష్టం చేశారు.టీడీపీ ఎంపీ సతీమణికి ఈడీ నోటీసులు రాలేదని స్వయంగా ఆ ఎంపీనే చెబుతోంటే? ఈ వ్యవహారంలో అసలు ఏం జరిగిందన్న విషయం తేలాలి కదా. ఆ వివరాల్లోకి వెళితే? కేశినేని చిన్ని సతీమణి జానకి లక్ష్మికి ఈడీ నోటీసులు జారీ అయినట్లుగా పలు వార్తా సంస్థలు సోమవారం ఓ వార్తను ప్రసారం చేశాయి.ఈ నోటీసులు కూడా లిక్కర్ స్కాంకు సంబంధించిన విచారణలోనే భాగంగా వచ్చాయని కూడా సదరు కథనాలు తెలిపాయి. అంతేకాకాకుండా ఇప్పటికే ఓ దఫా జానకి లక్ష్మికి నోటీసులు వచ్చాయని, ఆమె విచారణకు రాకపోవడంతో మరోమారు ఈడీ నోటీసులు జారీ చేసిందని కూడా ఆ కథనాలు వెల్లడించాయి. ఈ నెల 27న తమ ముందుకు విచారణకు హాజరు కావాలని కూడా సదరు నోటీసుల్లో ఈడీ పేర్కొన్నట్లు సమాచారం.అయితే ఈ వార్తలు వెలువడ్డ వెంటనే కేశినేని చిన్న రంగంలోకి దిగిపోయారు. లిక్కర్ స్కాంలో తన సతీమణికి ఈడీ నోటీసులు అన్న మాట పూర్తిగా అవాస్తవమని ఆయన చెప్పారు. ఫ్రైడ్ ఇన్ ఫ్రా కంపెనీకి ఈడీ నోటీసులు జారీ చేసిందని చెప్పిన చిన్ని? కొందరు ఆ నోటీసులు తన భార్యకు వచ్చినట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఓ గృహిణిని ఇలా పూర్తి వివరాలు తెలుసుకోకుండా బజారుకు లాగడం మంచి పద్ధతి కాదని కూడా ఆయన అన్నారు. ఏదేనీ విషయంలో పూర్తి వివరాలు తెలుసుకుని వార్తలు ప్రసారం చేయాలని, ఇక మహిళలకు సంబంధించిన విషయాల్లో ఈ తరహా జాగ్రత్తలు మరింతగా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.కేశినేని చిన్ని చెప్పిన వివరాల ప్రకారం అసలు విషయంలోకి వస్తే? లిక్కర్ స్కాంలో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి, ఆయన సంస్థలకు ఇతర సంస్థలతో ఉన్న సంబంధాలపై ఈడీ ఆరా తీసిందట. ఈ క్రమంలో రాజ్ కసిరెడ్డితో ఫ్రైడ్ ఇన్ ఫ్రాకు సంబంధాలున్నట్లు తేలిందట.అంతేకాకుండా ఈ సంస్థకు రాజ్‌కసిరెడ్డి నుంచి లావాదేవీలు కూడా జరిగాయట. ఈ లావాదేవీలు ఎలాంటివన్న అంశాన్ని తేల్చేందుకు రంగంలోకి దిగిన ఈడీ? ఫ్రైడ్ ఇన్ ఫ్రాకు నోటీసులు జారీ చేసిందట, సదరు సంస్థ ప్రతినిధులు ఈడీ ముందుకు విచారణకు సిద్ధమవుతున్నట్లుగా సమాచారం .అయితే ఫ్రైడ్ ఇన్‌ఫ్రా, రాజ్ కసిరెడ్డి సంస్థలతో పాటు కేశినేని చిన్నికి సంబంధించిన ఓ సంస్థ ఒకే అడ్రెస్ పెట్టి కంపెనీలను రిజిష్టర్ చేసినట్టుగా గతంలో ఆరోపణలు వినిపించాయి. ఆరోపణలనూ చిన్ని ఖండించారు.ఇక ఫ్రైడ్ ఇన్ ఫ్రాకు అసలు డైరెక్టర్లే లేరని కూడా చిన్ని వివరణ ఇచ్చారు. కేశినేని రియల్ ఎస్టేట్ కంపెనీలో మాత్రమే తన సతీమణి డైరెక్టర్ గా ఉన్నారనిఎందు, ఆమెకు ఫ్రైడ్ ఇన్ ఫ్రాతో ఎలాంటి సంబంధాలు లేవని కూడా ఆయన వివరణ ఇచ్చారు. మొత్తంగా కేశినేని సతీమణికి ఈడీ నోటీసులు వచ్చాయన్న వార్తలు కలకలమే రేపాయి.

# కడపలో నేతల సైలెంట్ ఎందుకో

కడప, మే 26  కొద్ది రోజులుగా ఒక పరిణామం చోటు చేసుకుంది రాష్ట్రంలో. తన తాతను చంపిన వారిని విడిచిపెట్టిన ఘనత తనది అంటూ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. అది మొదలు వైయస్ రాజారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి ల పై సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం జరుగుతోంది. ఆ ముగ్గురు నరరూప రాక్షసులు అంటూ చాలామంది నేతలు ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా పులివెందులకు చెందిన టిడిపి నాయకుడు పేర్ల పార్థసారథి రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. మరోవైపు మంత్రి పయ్యావుల కేశవ్ సైతం రాజారెడ్డి తో పాటు రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి లపై తీవ్ర ఆరోపణలు చేశారు. వారిది రక్త చరిత్ర అంటూ ఆరోపణలు గుప్పించారు.ఇంత జరుగుతున్నా కడప జిల్లా వైసీపీ నేతలు ఒక్కరంటే ఒక్కరు కూడా స్పందించకపోవడం విశేషం.ఇటీవల జగన్ మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ లో తెలుగుదేశం ఆరోపణలను ఖండించారు. ఎవరిది గొడ్డలి పార్టీ అంటూ ప్రశ్నించారు. గొడ్డలితోపాటు గన్ కల్చర్ టిడిపి హయాంలోనేనని ఆరోపించారు. అయితే అప్పటి నుంచి వైయస్ కుటుంబం చుట్టూ సోషల్ మీడియాలో విస్తృత దాడి జరుగుతోంది.

# ఆవు పాలు, గేదె పాలు ఏవి మంచిదో తెలుసా...?



ఆవు పాలు మరియు గేదె పాలు రెండూ తమదైన ప్రత్యేకతలు కలిగి ఉంటాయి. ఏది మంచిది అనే ప్రశ్నకు సమాధానం చెప్పడం కొంచెం కష్టమే. వ్యక్తిగత అవసరాలు, ఆరోగ్య పరిస్థితి మరియు ఇష్టాలపై ఆధారపడి ఉంటుంది.ఆవు పాల లాభాలు:ఎముకలు మరియు దంతాల ఆరోగ్యానికి కాల్షియం చాలా ముఖ్యం. ఆవు పాలు కాల్షియం యొక్క అద్భుతమైన మూలం.శరీరం కణాల నిర్మాణానికి మరియు మరమ్మతుకు ప్రోటీన్ అవసరం. పాలు ప్రోటీన్ యొక్క మంచి మూలం.విటమిన్ డి, బి12, పొటాషియం వంటి అనేక ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాలు ఆవు పాలలో లభిస్తాయి.కొన్ని అధ్యయనాల ప్రకారం, పాలు తాగడం బరువు తగ్గడానికి సహాయపడుతుంది.పాలలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది." జున్ను పాలు తాగుతున్నారా..?"ఆవు పాల నష్టాలు:కొంతమందికి ల్యాక్టోస్ అనే చక్కెరను జీర్ణించుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. ఇలాంటి వారికి పాలు తాగడం వల్ల అజీర్తి, వాయువు, అతిసారం వంటి సమస్యలు వస్తాయి.పూర్తి కొవ్వు పాలలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. ఇది హృదయ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.కొన్ని పాలలో గర్భధారణ హార్మోన్లు ఉంటాయి. ఇవి కొన్ని ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు.కొంతమందికి పాల ప్రోటీన్లకు అలర్జీ ఉంటుంది.గేదె పాల లాభాలు మరియు నష్టాలుగేదె పాలు పోషకాలతో నిండి ఉన్నాయి మరియు వేలాది సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా వినియోగించబడుతున్నాయి. అయితే, ఇతర పాల వలె, గేదె పాలకు కూడా కొన్ని లాభాలు మరియు నష్టాలు ఉన్నాయి.గేదె పాల లాభాలు:గేదె పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్లు మరియు ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యం, కండరాల అభివృద్ధి మరియు మొత్తం శరీర పనితీరుకు అవసరం. గేదె పాలలో ఉండే యాంటీబాడీలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి.గేదె పాలలోని ప్రోబయోటిక్స్ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి మరియు కడుపు సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి.గేదె పాలలోని ప్రోటీన్ శరీరాన్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది, ఇది బరువు నిర్వహణకు సహాయపడుతుంది.

# ఖాళీ కడుపుతో జీలకర్ర నీళ్లు తాగితే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..


వి జీలకర్ర నీళ్లు అనేది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉండే సహజ వైద్య పద్ధతి. జీలకర్రలో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల ఇది శరీరానికి మేలు చేస్తుంది. జీలకర్రని నీటిలో నానబెట్టడం ద్వారా వాటి పోషకాలు నీటిలో కలుస్తాయి, దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం ద్వారా మంచి ప్రయోజనాలను పొందవచ్చు. జీలకర్ర నీళ్లు తాగితే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు: జీర్ణశక్తి మెరుగుదల: జీలకర్ర నీళ్లు



జీర్ణ వ్యవస్థకు సహాయపడుతుంది. ఇందులో ఉండే థైమోల్ అనే పదార్థం జీర్ణరసాల ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది, దీని వల్ల గ్యాస్ సమస్య, మలబద్ధకం మరియు మానసిక ఒత్తిడి తగ్గుతుంది. "నిత్యం యవ్వనంగా, అందంగా ఉండాలంటే ఇవి గుప్పెడు తినండి" బరువు తగ్గడం: జీలకర్ర నీళ్లు బరువు తగ్గడంలో సహాయపడే ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలోని వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో తాగడం ద్వారా మెటాబాలిజం వేగంగా పనిచేస్తుంది, ఇది కొవ్వు కరుగుదలలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్ల సమృద్ధి: "పరగడుపున నిమ్మరసం తేనె తాగుతున్నారా? ఒక్కక్షణం ఆగండి!" జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ ఉంటాయి, ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ని నాశనం చేస్తాయి. దీని వల్ల చర్మం కాంతివంతంగా, ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. ఇన్ఫెక్షన్ల నివారణ: జీలకర్రలో యాంటీ మైక్రోబియల్ , యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. దీన్ని రోజూ తాగడం ద్వారా శరీరంలో ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. ముఖ్యంగా గుండెకు, లివర్‌కు రక్షణ కల్పిస్తుంది. "చీర బిగుతుగా కట్టుకునే మహిళలకు షాకింగ్ న్యూస్!" ఇమ్యూనిటీ పెంపు: జీలకర్రలో ఐరన్, విటమిన్ సి ఉంటాయి, ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఇది శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుండి కాపాడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. మొదలైన ఏపీ బడ్జెట్ సమావేశాలు.. ప్రాధాన్యతా రంగాలకు భారీ కేటాయింపులు । చర్మానికి , జుట్టుకు మేలు: జీలకర్రలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు చర్మం మరియు జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. జీలకర్ర నీళ్లు తాగడం వల్ల చర్మం మెరుస్తూ ఆరోగ్యంగా మారుతుంది, జుట్టు ముడతలు రాకుండా ఆరోగ్యంగా పెరుగుతుంది. మధుమేహ నియంత్రణ: జీలకర్ర నీళ్లు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచడానికి సహాయపడుతుంది. ఇది మధుమేహంతో బాధపడుతున్న వారికి సహాయపడవచ్చు. జీలకర్ర నీళ్లను ఎలా తాగాలి: జీలకర్ర నీళ్లను తయారు చేయడం చాలా సులభం. 1 టీస్పూన్ జీలకర్రను 1 గ్లాసు నీటిలో రాత్రి నానబెట్టాలి. ఉదయం ఆ నీటిని వడకట్టి ఖాళీ కడుపుతో తాగాలి. ఈ విధంగా తాగడం వల్ల మీరు ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. జీలకర్ర నీళ్లను మితంగా మాత్రమే తీసుకోవాలి. రోజూ తాగడమే కాకుండా వైద్యుల సూచనలను కూడా అనుసరించాలి.

# కొబ్బరి నీళ్లలో కొద్దిగా ఉప్పు కలిపి తాగితే శరీరానికి ఏమవుతుందో తెలుసా?

కొబ్బరి నీరు ప్రకృతిద్వారా అందించిన ఒక శుద్ధమైన, ఆరోగ్యకరమైన పానీయం. ఇది సహజసిద్ధమైన ఎలక్ట్రోలైట్స్, విటమిన్లు, ఖనిజాలు కలిగిన పానీయం కావడంతో ఆరోగ్యానికి చాలా మంచిది. కొబ్బరి నీరులో కొద్దిగా ఉప్పు కలిపి తాగడం కూడా ఆరోగ్యపరంగా కొన్ని ప్రయోజనాలు కలిగి ఉంటుంది, కానీ కొన్నిసార్లు దానికి ప్రతికూల ఫలితాలు కూడా కలగవచ్చు. ప్రయోజనాలు: హైడ్రేషన్: కొబ్బరి నీరులో సహజసిద్ధమైన ఎలక్ట్రోలైట్స్ ఉండటం వల్ల ఇది శరీరాన్ని తక్షణమే హైడ్రేట్ చేస్తుంది. కొద్దిగా ఉప్పు కలపడం వల్ల శరీరం మరింత సమర్థవంతంగా నీటిని గ్రహిస్తుంది. ఇది




వ్యాయామం తరువాత లేదా గరిష్ట వేడిలో బయట ఉన్నప్పుడు శరీరంలో తేమను తిరిగి పొందడంలో సహాయపడుతుంది. "ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు ఇవే!" ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్: కొబ్బరి నీరులో ఉన్న పొటాషియం, సోడియం వంటి ఎలక్ట్రోలైట్స్ శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. కొద్దిగా ఉప్పు కలపడం ద్వారా సోడియం స్థాయిని మరింత పెంచుకోవడం సాధ్యమవుతుంది, ఇది నీటిని తక్కువగా విడిచిపెట్టేలా చేయడంలో సహకరిస్తుంది. ఎసిడిటీ తగ్గించడం: "అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి." కొబ్బరి నీరు త్రాగడం వల్ల ఆమ్లాన్ని తగ్గిస్తుంది. కొద్దిగా ఉప్పు కలపడం వల్ల ఇది మరింత సమర్థవంతంగా పని చేస్తుంది. ఇది గ్యాస్ట్రిక్ సమస్యలను తగ్గించడంలో సహకరిస్తుంది. జీర్ణ ప్రక్రియకు సహాయం: కొబ్బరి నీరు సహజంగా తేలికగా ఉండి జీర్ణ ప్రక్రియను సులభతరం చేస్తుంది. ఆహారాన్ని సరిగ్గా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది.

# ప్లాస్టిక్ టిఫిన్ బాక్స్‌ల్లో ఫుడ్ తింటున్నారా? ఎంత డేంజరో తెలుసా?

ప్లాస్టిక్ టిఫిన్ బాక్స్‌లలో ఆహారం ఉంచి తినడం ఆరోగ్యంపై కొన్ని ప్రభావాలను చూపుతుందనే ఆందోళనలు ఉన్నాయి. ఆధునిక జీవనశైలిలో ఈ బాక్స్‌లు సులభంగా అందుబాటులో ఉండడంతో, పిల్లల నుండి పెద్దల వరకు ప్రతిరోజూ వీటిని వాడుతున్నారు. అయితే, ప్లాస్టిక్ టిఫిన్ బాక్స్‌లలో ఉన్న రసాయనాలు, వేడి చేయడం వంటివి ఆరోగ్యానికి కీడు కలిగించే అవకాశముంది. ముఖ్యంగా ప్లాస్టిక్ రసాయనాలు శరీరంలో చేరి, కొన్ని సందర్భాలలో క్యాన్సర్ వంటి వ్యాధులకు కారణం కావచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. ప్లాస్టిక్‌లో ఉండే హానికర రసాయనాలు: బిస్ఫెనాల్-ఏ (ఃఖం): కొన్ని ప్లాస్టిక్‌లు బిస్ఫెనాల్-ఏ (ఃఖం) అనే రసాయనాన్ని కలిగి ఉంటాయి, ఇది శరీరంలోకి ప్రవేశించి హార్మోన్లను అసమతుల్యంగా మార్చే ప్రమాదం ఉంది. ఃఖం వంటి రసాయనాలు ఎండోక్రైన్ వ్యవస్థకు హానికరంగా ఉంటాయి. దీర్ఘకాలంలో ఇది కేన్సర్‌కు కూడా కారణం కావచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. "చీర బిగుతుగా కట్టుకునే మహిళలకు షాకింగ్ న్యూస్!" ఫ్తాలేట్స్: ఫ్తాలేట్స్ అనే రసాయనాలు కూడా హార్మోన్లలో మార్పులు కలిగించవచ్చు. గుండె, పేగు, కేన్సర్ వంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. వేడి చేయడం వల్ల కలిగే సమస్యలు: ప్లాస్టిక్ టిఫిన్ బాక్స్‌లను వంట గదిలో వాడడం, లేదా మైక్రోవేవ్‌లో వేడి చేయడం వల్ల ప్లాస్టిక్‌లోని హానికర రసాయనాలు ఆహారంలోకి విడుదల కావచ్చు. ఈ రసాయనాలు శరీరంలోకి వెళ్లి తక్షణం సమస్యలు ఇవ్వకపోయినా, దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలను కలిగించే అవకాశం ఉంది. సున్నితమైన ప్లాస్టిక్: "ప్రమాదంలో మనిషి జీవితం: రోజుకు మనం ఎంత ప్లాస్టిక్ మింగుతున్నామో తెలుసా..?" ప్రథమంగా, ప్రతి ప్లాస్టిక్ ఒకేలా తయారు కాలేదు. నాణ్యమైన, ఫుడ్ గ్రేడ్ ప్లాస్టిక్‌లలో ఃఖం-ఫ్రీ టాగ్ ఉంటే, వీటిని ఉపయోగించడం మరింత సురక్షితం. కానీ, తక్కువ నాణ్యత గల ప్లాస్టిక్‌లు ఎక్కువగా వేడి చేయడం వల్ల కేన్సర్ ముప్పును పెంచుతాయని భావిస్తారు.



# అమ్మో.. ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం తింటున్నారా?



ప్రెషర్ కుక్కర్‌లో వంట చేయడం, భారతీయ వంటగదుల్లో చాలా సాధారణం. ఇది తక్కువ సమయంలో ఆహారాన్ని రుచికరంగా, సమర్థవంతంగా తయారు చేయడంలో సహాయపడుతుంది. అయితే, ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం ఆరోగ్యానికి ఎంతవరకు మంచిదో అనే ప్రశ్నకు సంబంధించి కొన్ని ఆరోగ్యపరమైన పాయింట్లు మరియు చర్చలు ఉన్నాయి. ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారంలో ప్రయోజనాలు: పోషకాల ప్రిజర్వేషన్: ప్రెషర్ కుక్కర్‌తో ఆహారాన్ని త్వరగా వండుతారు కాబట్టి ఇందులోని పోషకాలు బాగా కాపాడబడతాయి. సాధారణ వంటల్లో ఎక్కువ కాలం పైనుంచి తక్కువ ఉష్ణోగ్రతలో వండడం వల్ల అనేక పోషకాలు నశించే అవకాశం ఉంది. కానీ ప్రెషర్ కుక్కర్‌లో వండినప్పుడు తక్కువ సమయంలో ఆహారం ఉడికిపోవడంతో పోషకాలు మరింత ప్రిజర్వ్ అవుతాయి. "జినీఎజీబినీ ఔవలిబ: మీడియాకు గట్టిగా ఇచ్చిపడేసిన జొమాటో అఖా.. ఫ్యూచర్ డేటెట్ ఫుడ్‌పై క్లారిటీ" ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు: వేడి, గాలి తగలకుండా వేగంగా ఉడికించడం వల్ల విటమిన్ సి, బి విటమిన్లు, మరియు ఫైబర్ పోకుండానే ఉంటాయి. సలాడ్లు, కూరగాయలు, మరియు కాయధాన్యాలు ప్రెషర్ కుక్కర్‌లో వండినప్పుడు వాటిలోని ఖనిజాలు ఎక్కువగా కాపాడబడతాయి. సమయం మరియు ఇంధన ఆదా: "ఊఎటవతీజీఎజీట: వామ్మో బొద్దింకలు.. రెస్టారెంట్లలో దారుణ పరిస్థితులు..!" ప్రెషర్ కుక్కర్ తక్కువ సమయంలోనే ఎక్కువ ఆహారాన్ని వండే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇది గ్యాస్ లేదా విద్యుత్ పొదుపుకు కారణం అవుతుంది. ఈ విధానం వేగంగా కాయధాన్యాలు, మాంసాలు, కూరలు, వంటకాలు వండుకోవడానికి చాలా సులభమైనది. చెడు బాక్టీరియా నివారణ: ప్రెషర్ కుక్కర్ ఎక్కువ ఉష్ణోగ్రతలో వంట చేయడం వల్ల ఆహారంలో ఉండే హానికరమైన బాక్టీరియాను తక్షణం నాశనం చేస్తుంది. ఇలా చేయడం ద్వారా ఆహారం సురక్షితంగా ఉంటుందని భావించవచ్చు. "ఉదయాన్నే నానబెట్టిన గింజలు ఎందుకు తినాలి? శరీరంలో కలిగే మార్పులు ఏమిటి?" ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారంలో నష్టాలు: పోషక లోపం: ప్రెషర్ కుక్కర్ ఎక్కువ ఉష్ణోగ్రతను ఉపయోగించే కారణంగా కొన్నిసార్లు కొంతమేరకు పోషకాలు నశించే అవకాశం ఉంది. ముఖ్యంగా విటమిన్ సి, బి విటమిన్లు వంటివి అధిక వేడికి సున్నితంగా ఉండటంతో అవి కొంత పోవచ్చు. కార్బనేట్ ఉత్పత్తి: కొన్ని పరిశోధనల ప్రకారం, ప్రెషర్ కుక్కర్‌లో అధిక వేడిలో వండిన ఆహారంలో కార్బనేట్ అనేది ఏర్పడవచ్చు. ఈ కార్బనేట్స్ ఎక్కువగా ఉండడం ఆరోగ్యానికి హానికరం కావచ్చని అంటున్నారు, కానీ దీనిపై ఇంకా పూర్తి స్థాయి పరిశోధన అవసరం. సహజ రుచులు నశించడం: ఒటలవతీబితిబవఎవనిబి కొన్ని కూరగాయలు, కాయధాన్యాలు ఉడికినపుడు వాటి సహజ రుచులు ప్రెషర్ కుక్కర్‌లో నశించవచ్చు. ఈ రసాలు పోవడం వల్ల ఆహారం యొక్క సహజ రుచులు కొంచెం తగ్గిపోవచ్చు. అధిక వేడి, ఒత్తిడితో ఆహారం పాచిపోవడం: అధిక వేడి మరియు ఒత్తిడి కారణంగా ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం కొన్నిసార్లు పాచిపోవడం లేదా కఠినంగా మారిపోవచ్చు. ఉదాహరణకు, కూరగాయలు లేదా కాయధాన్యాలు ఎక్కువగా వండితే దాని ఫైబర్ కఠినతరం కావచ్చు, ఇది జీర్ణం కావడం కష్టమవుతుంది. అధిక ఒత్తిడి వల్ల పోషకాల నష్టం: కొన్ని సున్నితమైన పోషకాలు అధిక ఒత్తిడిలో ప్రిజర్వ్ చేయడం కష్టమైన పని, ఎందుకంటే అవి సులభంగా విరుగుడతాయి. ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం మితంగా వాడితే ఆరోగ్యానికి మంచిదేనని చెప్పొచ్చు. అయితే, సున్నితమైన పోషకాలు, ప్రత్యేకంగా కొందరు ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం, మరికొన్ని వంటకాలను సన్నని వేడి మీద వండడం ఉత్తమం.




# స్పోర్ట్స్ న్యూస్

## పాండ్యను కెప్టెన్‌గా చేయను.. జట్టులో కొనసాగిస్తాను: టీమిండియా మాజీ క్రికెటర్



ఐపీఎల్ 2026 నుంచి ముంబై ఇండియన్స్ ముందుగానే నిష్క్రమించడంతో హార్దిక్ పాండ్య కెప్టెన్సీపై విమర్శలు వ్యక్తమయ్యాయి. వచ్చే సీజన్‌లో ఈ ఆల్‌రౌండర్ జట్టుకు నాయకత్వం వహించకూడదని కొంతమంది క్రీడా నిపుణులు, అభిమానులు సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో అతను 8 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 146 పరుగులు చేసి.. 3 వికెట్లు మాత్రమే తీశాడు. వచ్చే ఏడాది హార్దిక్ ఎంఐ కెప్టెన్‌గా కొనసాగడం తనకు ఇష్టంలేదంటూ భారత మాజీ బ్యాటర్ వసీం జాఫర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే పాండ్య వ్యక్తిగత ఆటపై దృష్టి పెట్టేందుకు ఫ్రాంచైజీ అతన్ని తప్పకుండా జట్టులో కొనసాగించాలని పేర్కొన్నాడు.జాఫర్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ.. 'నేను అతడిని కెప్టెన్‌గా చేయను, కానీ జట్టులో తప్పకుండా కొనసాగిస్తాను. అతను మరింతగా రాణించి, తనలోని అత్యుత్తమ ప్రతిభను వెలికితీయాలని నేను కోరుకుంటున్నాను' అని అన్నాడు. అలానే హార్దిక్ స్థానంలో కెప్టెన్‌గా ఎవరిని నియమిస్తారని అడగ్గా.. 'ప్రస్తుత పరిస్థితుల్లో కెప్టెన్‌ను ఎంపిక చేయడం కష్టం' అని జాఫర్ సమాధానం ఇచ్చాడు.ఈ సీజన్ తమ చివరి లీగ్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో 30 పరుగుల తేడాతో ఓటమి పాలైన ముంబై ఇండియన్స్.. పాయింట్ల పట్టికలో నిరాశాజనకంగా తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకుంది. పాయింట్లతో పట్టికలో తొమ్మిదో స్థానంలో నిలిచినప్పటికీ కెప్టెన్ హార్దిక్‌పై ఎటువంటి నిందలు వేయడం జరగదని ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ కోచ్ కీరన్ పొలార్డ్ స్పష్టం చేశారు. నాయకత్వ కోణం నుంచి చూస్తే, హార్దిక్ వ్యక్తిగతంగా ఆశించిన స్థాయిలో రాణించలేదని పొలార్డ్ విలేకరులతో అన్నారు. 'యాజమాన్య సిబ్బందిగా మేము కోరుకున్నట్లుగా జరగకపోయి ఉండవచ్చు. ఫ్రాంచైజీకి నాయకత్వం వహించడానికి, అతడు రాణించడానికి మేము అన్ని విధాలుగా ప్రయత్నించాము. ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ విఫలమనేది.. కేవలం ఏ ఒక్క వ్యక్తి తప్పిదం కాదు. తమ ఫ్రాంచైజీ సామూహిక వైఫల్యం' అని పొలార్డ్ అన్నారు.

## ఐపీఎల్‌లో కొత్త చరిత్ర.. ఆ నాలుగింట్లో ఏ జట్టు గెలిచినా..!




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కీలక దశకు చేరుకుంది. నేటి నుంచి ప్లే ఆఫ్స్ సమరం ప్రారంభం కానుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్.. ప్లే ఆఫ్స్‌కు చేరుకున్నాయి. నేడు ధర్మశాల వేదికగా ఆర్సీబీ–గుజరాత్ టైటాన్స్ తలపడనున్నాయి. ఇందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకోనుంది. అయితే ఈ సీజన్ ప్లే ఆఫ్స్‌లో ఓ ఆసక్తికర విషయం ఉంది. ఈ నాలుగు జట్లలో ఏ టీమ్ టైటిల్ గెలిచినా.. దానికి అది రెండో విజయం కానుంది.18 ఏళ్ల నిరీక్షణ తర్వాత గతేడాది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ విజేతగా నిలిచింది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ.. ఈ సీజన్‌లో ప్రస్తుతం అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఐపీఎల్ 2026లోనూ గెలిస్తే.. ఆ జట్టు రెండోసారి ట్రోఫీని ముద్దాడుతుంది.గుజరాత్ టైటాన్స్ జట్టు 2022లో ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచింది. జీటీకి అదే తొలి సీజన్ కావడం విశేషం. హార్దిక్ పాండ్య కెప్టెన్సీలో కప్పును ముద్దాడి గుజరాత్ చరిత్ర సృష్టించింది. ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్న జీటీ.. ఈ సీజన్‌లోనూ గెలిస్తే.. అది రెండో టైటిల్ అవుతుంది.సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 2016లో ఐపీఎల్ విజేతగా నిలిచింది. డేవిడ్ వార్నర్ కెప్టెన్సీలో కప్పును ముద్దాడింది. ఈ సీజన్‌లో మూడో స్థానంలో ఉన్న ఎస్ఆర్‌హెచ్.. కప్పు గెలిస్తే అది రెండోసారి అవుతుంది.ఐపీఎల్ ప్రారంభించిన తొలి ఏడాది రాజస్థాన్ రాయల్స్ కప్పు గెలిచింది. 2008లో షేన్ వార్న్ సారథ్యంలో టైటిల్ విన్నర్‌గా నిలిచింది. ఇప్పటి వరకు మళ్లీ కప్పు గెలవలేదు. ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న ఆర్ఆర్.. ఈసారి ట్రోఫీ గెలిస్తే అది రెండోసారి అవుతుంది.

## ఇన్‌స్టాలో పోస్టులు డిలీట్ చేసిన అర్ష్‌దీప్ సింగ్!


ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్ అనూహ్యంగా టోర్నీ నుంచి ఎలిమినేట్ అయింది. ఈ క్రమంలో పంజాబ్ స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌కు సంబంధించిన ఓ వార్త తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే అతడు.. తాజాగా ఓ నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్ 2026 నుంచి పంజాబ్ కింగ్స్ నిష్క్రమించిన తర్వాత.. ఇన్‌స్టాగ్రామ్‌లో అర్ష్‌దీప్ సింగ్ అనేక పోస్టులు తొలగించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అతడి ఖాతాలో 44



పోస్టులు మాత్రమే ఉన్నాయి. విరాట్ కోహ్లీతో చేసిన రీల్ కూడా అతడి ప్రొఫైల్‌లో కనపడకపోవడంతో.. అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. విరాట్‌తో చేసిన ఆ రీల్ దాదాపు 1.5 కోట్లకు పైగా వ్యూస్ సాధించింది.పంజాబ్ కింగ్స్ ఆటగాళ్లకు సోషల్ మీడియా వినియోగంపై ఫ్రాంచైజీ కొత్త మార్గదర్శకాలు జారీ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. జట్టు ఆటగాళ్లకు సంబంధించిన వీడియోలు ఇకపై ఫ్రాంచైజీ అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారానే రూపొందించి విడుదల చేయాలనే సూచనలు వచ్చినట్లు సమాచారం. దీంతో అర్ష్‌దీప్ పోస్టుల తొలగింపునకు దీనికి సంబంధం ఉందా? అన్న చర్చ కూడా సాగుతోంది.అయితే, లీగ్ స్టేజ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్ మ్యాచ్ అనంతరం.. అర్ష్‌దీప్ సింగ్ ఓ రీల్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఆ వీడియోలో పంజాబ్ స్టార్ ప్లేయర్ యుజ్వేంద్ర చాహల్.. చేతులు అడ్డం పెట్టుకుని ఈ సిగరేట్ వేప్ చేస్తూ కనిపించాడు. దానిపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. ఆ ఘటన అనంతరం.. ఐపీఎల్ 2026 ముగిసే వరకు వ్లాగింగ్ ఆపేయాలని బీసీసీఐ అర్ష్‌దీప్‌ను కోరినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో అర్ష్‌సింగ్ ఇన్‌స్టా పోస్టులు డిలీట్ చేయడం నెట్టింట కొత్త చర్చకు దారితీసింది.

## వరల్డ్‌కప్ ముందర మెస్సీకి గాయం.. పరేషాన్‌లో అర్జెంటీనా..!

ఫిఫా ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ అర్జెంటీనా(ంతీణవనిబితినిజీ)కు బిగ్ షాక్. గత సీజన్‌లో సంచలన ఆటతో జట్టును విజేతగా నిలిపిన లియోనల్ మెస్సీ అనూహ్యంగా గాయపడ్డాడు. మెగా టోర్నీకి సన్నద్ధత శిబిరానికి ముందే తొడ కండరాల గాయంతో బాధ పడుతున్న మెస్సీ.. సాకర్ వరల్డ్‌కప్ ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. దాంతో, దిగ్గజ ఆటగాడి సేవల్ని కోల్పోతామా? అని అర్జెంటీనా టీమ్, అభిమానులు పరేషాన్ అవుతున్నారు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా సాకర్ ప్రపంచకప్‌ను నిలబెట్టుకోవాలనుకుంటున్న అర్జెంటీనా బిగ్ షాక్ తప్పేలా లేదు. నాలుగేళ్ల క్రితం ఖతార్‌లో ఫ్రాన్స్‌పై మెరుపు గోల్స్‌తో ట్రోఫీ అందించిన కెప్టెన్ లియోనల్ మెస్సీ ఈసారి టోర్నీకి దూరమయ్యేలా ఉన్నాడు. బ్రిటన్‌కు చెందిన ఇంటర్ మియామి క్లబ్‌కు ఆడుతున్న లియోన్ మెస్సీ ఆదివారం మ్యాచ్ ఆడుతూ మైదానంలో గాయపడ్డాడు.



## ఫ్యాన్స్‌ను కలవరపెడుతున్న వరుణుడు.. ఆర్సీబీ, జీటీ క్వాలిఫయర్-1 మ్యాచ్‌కు వర్షం ముప్పు




ధర్మశాల : మంగళవారం ధర్మశాలలో జరిగే ఐపీఎల్ 2026 క్వాలిఫయర్ –1లో( హై ఓల్టేజ్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్‌తో(ఖీఅః లబ ఉ) తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌లోకి వెళ్లనుండగా ఓడిన జట్టుకు క్వాలిఫయర్ –2 రూపంలో మరో అవకాశం ఉంటుంది. రెండు జట్లు 14 మ్యాచ్‌లలో 18 పాయింట్లతో సమంగా ప్లేఆఫ్స్‌లోకి ప్రవేశించాయి. మెరుగైన నెట్ రన్–రేట్ కారణంగా ఆర్సీబీ, జీటీని అధిగమించి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.అయితే ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉండటంతో ఫ్యాన్స్‌ను ఆందోళనకు గురి చేస్తున్నది. అక్యూవెదర్ ప్రకారం నగరంలో సుమారు 14 నుండి 25 శాతం మేఘావృతమై ఉండటంతో పాటు 80 శాతం వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. దీంతో మ్యాచ్ కొనసాగడంపై అనుమానపు మేఘాలు కమ్ముకున్నాయి. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దయితే మెరుగైన నెట్ రన్–రేట్ ఉన్న జట్టుకే మేలు జరుగుతుంది.క్వాలిఫయర్ –1, ఎలిమినేటర్ లేదా క్వాలిఫయర్ 2కు రిజర్వ్ డే లేనందున లీగ్ దశ పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచిన ఆర్సీబీ జట్టుకే ప్రయోజనం ఉంటుంది.ఎందుకంటే 14 మ్యాచ్‌లలో తొమ్మిది విజయాలు, 18 పాయింట్లు, +0.78 ఆకట్టుకునే నెట్ రన్ రేట్‌తో ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన మొదటి జట్టుగా ఆర్సీబీ నిలిచింది. కాగా, ఐపీఎల్ నిబంధనల ప్రకారం వర్షం కారణంగా ఆటకు అంతరాయం ఏర్పడితే 6 ఓవర్లకు కుదిస్తారు. లేదా సూపర్ ఓవర్ ద్వారా విజేతను నిర్ణయించే అవకాశం ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఉన్న ఆర్సీబీ ఆత్మవిశ్వాసంతో క్వాలిఫయర్– 1లోకి అడుగుపెట్టగా ఎలాగైనా మరో కప్‌ను ఒడిసి పట్టాలని జీటీ ఉవ్విళ్లూరుతోంది.

## కింగ్ కోహ్లీని కలవరపెడుతున్న ప్లేఆఫ్స్ రికార్డ్స్.. జీటీ బౌలింగ్‌తో జాగ్రత్త అంటున్న సెహ్వాగ్


హైదరాబాద్ : ఐపీఎల్ ప్లేఆఫ్స్ (మ్యాచ్‌లలో విరాట్ కోహ్లీబ్యాటింగ్ రికార్డులు ఆర్సీబీ అభిమా నులను, విశ్లేషకులను కలవరపెడుతున్నాయి. లీగ్ దశలో నిలకడగా రాణించే కోహ్లీ.. ప్లేఆఫ్స్ ఒత్తిడిలో మాత్రం తీవ్రంగా తడబడుతుండటం





ఆందోళన కలిగిస్తోంది. 14 మ్యాచ్‌లలో తొమ్మిది విజయాలు, 18 పాయింట్లు, +0.78 ఆకట్టుకునే నెట్ రన్ రేట్‌తో, ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన మొదటి జట్టుగా ఆర్సీబీ నిలిచింది. ఈ క్రమంలో మంగళవారం ధర్మశాలలో జరిగే ఐపీఎల్ 2026 క్వాలిఫయర్ 1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్‌తో తలపడనున్నందున అందరి దృష్టి విరాట్ కోహ్లీపైనే ఉంది.విరాట్ కోహ్లీ ఈ సీజన్‌లో 14 మ్యాచ్‌లలో 557 పరుగులు సాధించాడు. ఈ నెల ఆరంభంలో ధర్మశాలలో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన తన చివరి మ్యాచ్‌లో 58 పరుగులు చేశాడు. ఫైనల్‌కు చేరడానికి ఆర్‌సీబీకి రెండు అవకాశాలు లభిస్తుండగా ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు డిఫెండింగ్ ఛాంపియన్స్‌కు కోహ్లీ ఫామ్ కీలకంగా మారనుంది. అయితే 17 ప్లేఆఫ్ మ్యాచ్‌లలో కోహ్లీ 26.40 సగటుతో, 121.10 స్ట్రైక్ రేట్‌తో 396 పరుగులు మాత్రమే చేశాడు. ఇప్పటికైనా ప్లేఆఫ్స్‌లో కోహ్లీ పరుగుల వరద పారించాలని ఆర్సీబీ జట్టు కోరుకుంటోంది.ఇదిలా ఉండగా మంగళవారం హెచ్‌పీసీఏ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో జరిగే కీలక పోరులో డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఉన్న ఆర్‌సీబీ ఆత్మవిశ్వాసంతో క్వాలిఫయర్– 1లోకి అడుగుపెట్టనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్‌కు నేరుగా చేరుకుంటుంది. ఓడిన జట్టు టైటిల్ పోరుకు చేరుకోవడానికి మరో అవకాశం ఉంటుందికాగా, మొదటి క్వాలిఫయర్ మ్యాచ్ సందర్భంగా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆర్సీబీ, జీటీ జట్లలో గుజరాత్ టైటాన్స్ బౌలింగ్ యూనిట్ చాలా బలంగా ఉందన్నారు. ఎస్ఆర్‌హెచ్‌తో జరిగిన మ్యాచ్‌లో భువనేశ్వర్, హేజిల్‌వుడ్ వికెట్లు తీయలేకపోవడం వల్లే ఓడిపోయారు. దానిని మర్చిపోయి ముందుకు వెళ్లాలన్నారు. ఈ మ్యాచ్‌లో గెలవాలంటే ఆర్సీబీ చెమటోడ్చాలని సూచించారు

## ఐపీఎల్ 2026: క్వాలిఫైయర్ మ్యాచ్ రద్దు?

ఐపీఎల్ 2026 సీజన్ తుది దశకు చేరుకుంది. మరికొన్ని గంటల్లో క్వాలిఫైయర్ పోరు ప్రారంభం కానుంది. ధర్మశాల వేదికగా గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు వెళ్తోంది కాబట్టి.. ఇరు జట్లు తమ సర్వశక్తులూ ఒడ్డడానికి సిద్ధమయ్యాయి. అయితే వర్షం కారణంగాఈ హై–వోల్టేజ్ మ్యాచ్ పూర్తిగా రద్దయ్యే పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయని వార్తలు వస్తున్నాయి.నేడు(మంగళవారం) ధర్మశాలలో వర్షం కురిసే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా పగలు భారీ వర్షం పడే సూచనలు కనిపిస్తున్నాయి. దీనికి తోడు మ్యాచ్ జరిగే సమయంలో కూడా వర్షం పడే అవకాశం ఉందట. అయితే మ్యాచ్ పూర్తిగా రద్దయ్యేంత వాన ప్రభావం ఉండకపోవచ్చని పలువురు అభిప్రాయ పడుతున్నారు. టాస్ పడే సమయానికి వర్షం పడటం వల్ల మ్యాచ్ ప్రారంభం కావడంలో కాస్త ఆలస్యం జరగొచ్చు కానీ, రాత్రి సమయంలో వర్షం కురిసే అవకాశం తక్కువగానే ఉందని సమాచారం.కొండ ప్రాంతమైన ధర్మశాలలో వాతావరణం ఎప్పుడు ఎలా మారుతుందో ఊహించడం ఎవరికీ సాధ్యం కాదు. అందుకే వాతావరణం అనుకూలించి మ్యాచ్ సజావుగా సాగాలని క్రికెట్ అభిమానులు కోరుకుంటున్నారు. ఒకవేళ సాయంత్రం వర్షం పడి పిచ్‌ను ఎక్కువ సమయం కవర్లతో కప్పి ఉంచాల్సి వస్తే.. అది ఇరు జట్ల వ్యూహాలపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసే జట్టుకు ఇబ్బందులు ఎదురుకావచ్చు, ఎందుకంటే ప్రారంభంలో బంతి తక్కువ బౌన్స్ అయ్యే అవకాశం ఉంది. ఇది బౌలర్లకు బాగా కలిసిరానుంది. మొత్తంగా ఈ రసవత్తర పోరులో గుజరాత్ తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంటుందో, లేక ఆర్సీబీ పుంజుకుని ఫైనల్ బెర్త్ ఖరారు చేసుకుంటుందో చూడాలి.






# 90 స్ డేస్ లోకి వెళ్లిపోయిన అందాల నటి!




90ల నాటి బాలీవుడ్ చిత్రాలలో గోవిందా– కరిష్మా కపూర్ కాంబినేషన్‌కు ప్రత్యేకమైన క్రేజ్ ఉండేది. ఇద్దరి కలయికలో రిలీజ్ అయిన 'కూలీ నెం. 1' (1995) అప్పట్లో ఎంతటి భారీ విజయాన్ని సాధించిందో తెలిసిందే. ఈ సినిమాలోని 'హుస్న్ హై సుహానా' అనే ఐకానిక్ డ్యాన్స్ నంబర్ ఇప్పటికీ ఎంతో మంది అభిమానులను ఊపేస్తూనే ఉంది. తాజాగా ఓ రియాలిటీ షోలో పాల్గొన్న కరిష్మా కపూర్ ఆ పాట చిత్రీకరణ సమయంలో తాను ఎదుర్కొన్న ఒత్తిడిని, ఆనాటి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. 'ఇండియాస్ బెస్ట్ డ్యాన్సర్' రియాలిటీ షో ప్రీమియర్ ఎపిసోడ్‌కు కరిష్మా కపూర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఒక కంటెస్టెంట్ 'హుస్న్ హై సుహానా" పాటకు అద్భుతమైన నృత్య ప్రదర్శన చేయడంతో కరిష్మా ఒక్కసారిగా ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళ్ళిపోయారు.ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆ పాట షూటింగ్ సమయంలో తాను విపరీతమైన ఆందోళనకు, కంగారుకు లోనయ్యానని బహిరంగంగా వెల్లడించారు.

ఆ సమయంలో తన వయస్సు 17 లేదా 18 ఏళ్లు మాత్రమేనని, ఆ వయస్సులో ఇండస్ట్రీలోనే టాప్ పెర్ఫార్మర్ అయిన గోవిందా వంటి స్టార్ హీరోతో కలిసి డ్యాన్స్ చేయాల్సి రావడం పెద్ద బాధ్యతగా అనిపించిందని కరిష్మా చెప్పారు. స్క్రీన్‌పై గోవిందా ఇచ్చే ఎనర్జీని అందుకోవడం, ఆయన టైమింగ్‌కు మ్యాచ్ చేయడం అనేది ఒక నూతన నటికి ఎంతో సవాలుతో కూడుకున్న విషయమని ఆమె పేర్కొన్నారు.ఆ ఎనర్జీని మ్యాచ్ చేయడమే తన భయానికి ప్రధాన కారణమని వివరించారు. గోవిందాతో కలిసి నటించడమే కాకుండా ఆ పాటతో మరో కొత్త కలయిక కూడా తోడైందని కరిష్మా తెలిపారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ గణేష్ ఆచార్య మాస్టర్‌తో ఆమెకు అది మొదటి లేదా రెండవ పాట. అటు హీరో గోవిందాతో సరిసమానంగా చేయాలి. ఇటు కొత్త కొరియోగ్రాఫర్ గణేష్ ఆచార్య కంపోజిషన్‌ను సరిగ్గా ప్రెజెంట్ చేయాలి. అందుకే ఆ కాంబినేషన్ తనకు ఎంతో కొత్తగా ఒత్తిడితో కూడుకున్నదిగా అనిపించిందని కరిష్మా గుర్తుచేసుకున్నారు. అయితే సెట్స్‌లో తన భయాన్ని పోగొట్టడానికి దర్శకుడు డేవిడ్ ధావన్ ఎంతో సహాయం చేశారని కరిష్మా కపూర్ కృతజ్ఞతతో స్మరించుకున్నారు.షూటింగ్ సమయంలో కరిష్మా దగ్గరకు వచ్చిన డేవిడ్ ధావన్.. ఆయన (గణేష్ ఆచార్య) ఎంతో ప్రతిభావంతుడైన కొత్త మాస్టర్' అని పరిచయం చేస్తూ ధైర్యం చెప్పారు. ఆ సమయంలో కరిష్మా ఎంత సిగ్గుపడుతూ కూర్చున్నారో, మాస్టర్ గణేష్ ఆచార్య కూడా అంతే మొహమాటపడుతూ ఉన్నారని ఆ తర్వాత చిత్రబృందం అంతా కలిసి వారిద్దరికీ ఐటమ్ సాంగ్ ప్రాముఖ్యతను, గోవిందాతో ఎలా డ్యాన్స్ చేయాలో వివరించి కంఫర్టబుల్‌గా మార్చారని తెలిపారు. ఆ విధంగా అందరి ప్రోత్సాహంతో రూపుదిద్దుకున్న ఆ పాట నేటికీ ఎవర్‌గ్రీన్ చార్ట్‌బస్టర్‌గా నిలిచిపోయింది. మూడు దశాబ్దాలు దాటినా ఈ పాటకున్న క్రేజ్ తగ్గకపోవడం విశేషం.



# పిల్లల్ని ఈ ప్రపంచంలోకి తీసుకురావద్దు.. జగపతి సెన్సేషనల్ కామెంట్స్!

: టాలీవుడ్ సీనియర్ నటుడు జగపతి బాబు మరోసారి తన ముక్కుసూటి వ్యాఖ్యలతో చర్చనీయాంశంగా మారారు. కెరీర్ ప్రారంభంలో ఫ్యామిలీ హీరోగా ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఆయన.. ఇప్పుడు విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్ పాత్రల్లో తనదైన ముద్ర వేస్తున్నారు. అయితే సినిమాలకన్నా బయట ఆయన చెప్పే జీవిత తత్వాలు, ఫ్యామిలీ, పిల్లలు, సమాజం గురించి వ్యక్తపరిచే అభిప్రాయాలే తరచూ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ ప్రపంచంలోకి పిల్లలను తీసుకురావొద్దంటూ చేసిన వ్యాఖ్యలు పెద్ద చర్చకు దారితీశాయి. ప్రస్తుతం ప్రపంచం వెళ్తున్న దిశ తనను భయపెడుతోందని జగపతి బాబు అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో మానవ సంబంధాలు క్రమంగా దూరమవుతున్నాయని ఆయన అన్నారు. కలియుగం అనేది ఇప్పుడు కళ్లముందే కనిపిస్తోందని, ప్రపంచం పూర్తిగా వేరే దిశలోకి వెళ్తోందని, ఫ్యూచర్ చాలా భయంకరంగా అనిపిస్తోందని, అలాంటి పరిస్థితుల్లో మన స్వార్థం, సరదా కోసం పిల్లలను ఈ ప్రపంచంలోకి ఎందుకు తీసుకురావాలని ప్రశ్నించారు. తల్లిదండ్రులు పిల్లలను కనడం తమ కోరిక కోసం మాత్రమేనని, కానీ ఆ పిల్లలే తర్వాత జీవితంలో అనేక ఒత్తిడులు, సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే టైమ్ లో పిల్లల పెంపకం, పెళ్లిళ్ల విషయంలో కూడా తన అభిప్రాయాలను ఆయన మరోసారి స్పష్టంగా వెల్లడించారు. గతంలో కూడా తన పెద్ద కూతురికి పెళ్లి చేయడం తప్పైందని చెప్పిన జగపతి బాబు, తన చిన్న కూతురికి తాను స్వయంగా పెళ్లి చేయనని కూడా చెప్పిన విషయం తెలిసిందే. పిల్లల జీవితాలను తల్లిదండ్రులు నియంత్రించాలనుకోవడం ప్రేమ కాదని, అది బాధ్యత పేరుతో చేసే ఒత్తిడేనని ఆయన అభిప్రాయపడ్డారు. జగపతి బాబు దృష్టిలో బాధ్యత అనే పదానికంటే ప్రేమ అనే భావన గొప్పదట. పిల్లలకు ఏది ఇష్టమో అది చేసుకునే స్వేచ్ఛ ఇవ్వడమే నిజమైన ప్రేమ అని ఆయన పేర్కొన్నారు. పెళ్లి చేసుకోమని ఒత్తిడి చేయడం బాధ్యత కాదని, నీకు నచ్చినట్టు జీవించు అని చెప్పడమే ప్రేమని ఆయన వ్యాఖ్యానించారు. తన పెద్ద కూతురికి పిల్లలు వద్దని, అవసరమైతే దత్తత తీసుకుని పెంచుకుంటానని చెప్పినప్పుడు కూడా తాను పూర్తి మద్దతు ఇచ్చానని తెలిపారు. జగపతి బాబు చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. కొందరు ఆయన ఆలోచనలను ఆధునిక దృక్పథంగా అభినందిస్తుంటే, మరికొందరు మాత్రం కుటుంబ వ్యవస్థపై ఇటువంటి వ్యాఖ్యలు అతిగా ఉన్నాయని అభిప్రాయపడుతున్నారు. అయినప్పటికీ పిల్లల భవిష్యత్తు, సమాజ మార్పులు, తల్లిదండ్రుల బాధ్యతలపై ఆయన లేవనెత్తిన ప్రశ్నలు మాత్రం ఆలోచింపజేసేలా ఉన్నాయనే మాట వినిపిస్తోంది.





# కోకాపేటలో ప్రభాస్ డ్రీమ్ హౌస్.. 300 కోట్ల బడ్జెట్‌తో భారీ మాన్షన్!

పాన్–ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ తన కలల ఇంటిని సాకారం చేసుకునే పనిలో సీరియస్‌గా నిమగ్నమయ్యారు. దాదాపు రెండేళ్ల క్రితం హైదరాబాద్‌లోని కోకాపేట్ ఓఆర్ఆర్ జంక్షన్ సమీపంలో ఎకరం రూ.75 కోట్ల చొప్పున భారీ ధర వెచ్చించి కొన్ని ఎకరాల భూమిని ఆయన కొనుగోలు చేశారు. ఇప్పుడు అదే స్థలంలో ఒక అత్యంత విలాసవంతమైన భారీ ప్యాలెస్ లాంటి ఇంటి నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు అత్యంత సమీపంలో ఇది ఉంది. ప్రభాస్ వ్యక్తిగత అభిరుచికి అనుగుణంగా అంతర్జాతీయ స్థాయి ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్ల పర్యవేక్షణలో ఈ మాన్షన్ రూపుదిద్దుకుంటోందని సమాచారం. కేవలం భూమి కొనుగోలుకే వందల కోట్లు ఖర్చు చేయగా.. ఈ ఇంటి నిర్మాణం కోసం కనీసంగా రూ.300 కోట్లకు పైగా బడ్జెట్ కేటాయించారనే గుసగుసలు ఇప్పుడు టాలీవుడ్‌లో వైరల్ అవుతున్నాయి. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి సొంత ఇల్లు ఆ ఏరియాకే ల్యాండ్‌మార్క్‌గా విరాజిల్లుతోంది. ముంబైలో అమితాబ్ బచ్చన్ –జల్సా, షారూఖ్ ఖాన్ –మన్నత్ తరహాలోనే చిరంజీవి నివాసం కూడా సందర్శకులకు, టూరిస్టులకు ఒక స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తోంది. అదే జూబ్లీహిల్స్ పరిసరాల్లోనే నటసింహం నందమూరి బాలకృష్ణ కూడా ఒక కొత్త ఇంటిని నిర్మించుకుంటున్నట్లు గతంలో వార్తలొచ్చాయి. అలాగే యంగ్ టైగర్ ఎన్టీఆర్ సైతం ఇదే ప్రాంతంలో తన సొంత స్థలంలో అత్యంత విలాసవంతమైన గృహాన్ని నిర్మిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. మన స్టార్ హీరోల ఇళ్లన్నీ ఇలా 40 నిమిషాల ప్రయాణ దూరంలో ఉన్న కోకాపేటలో ప్రభాస్ తన ఇంటిని నిర్మిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్ పూర్తవడానికి దాదాపు ఏడాదిన్నర సమయం పట్టవచ్చని తెలుస్తోంది. అయితే ఈ భారీ ఇంటి నిర్మాణ వార్త బయటకు వచ్చిన వెంటనే ప్రభాస్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా సందడి చేయడం మొదలుపెట్టారు. "ఇదిగో డార్లింగ్.. ఈ ఇల్లు నిర్మాణం పూర్తయిన వెంటనే పెళ్లి చేసుకుని లైఫ్‌లో సెటిల్ అయిపోవాలి" అంటూ మురిపెంగా కామెంట్లు పెడుతూ తమ హీరోకు అడ్వాన్స్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇండస్ట్రీలో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్‌గా ఉన్న ప్రభాస్ పెళ్లి ముచ్చట ఎప్పుడు వస్తుందా? అని ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు ఈ కొత్త ఇల్లు ఒక గట్టి ఆశను రేకెత్తించింది. ట్రోలింగే ఇక ప్రభాస్‌కు ఇండస్ట్రీ వ్యవహారాలతో పాటు రాయదుర్గంలో ఒక సొంత అతిథి గృహం కూడా ఉంది ప్రస్తుతానికి టాలీవుడ్ అగ్ర హీరోలైన అల్లు అర్జున్, మహేష్ బాబు, రామ్ చరణ్ వంటి వారంతా ఇంచుమించు జూబ్లీహిల్స్, ఫిలింనగర్ పరిసర ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు. వీరందరికీ మరీ కూతవేటు దూరంలో కాకపోయినా..ఐటీ కారిడార్‌కు వేగంగా అందుబాటులో ఉండేలా కోకాపేట రేంజ్‌లో ప్రభాస్ తన కొత్త సామ్రాజ్యాన్ని నిర్మించుకుంటున్నారు. అయితే దీనికి సంబంధించిన అధికారిక సమాచారం ఇంకా అందుబాటులోకి రావాల్సి ఉంది.




# ఆ ముగ్గురు హీరోలకు లక్కీ ఛార్మ్ గా మారిన స్టార్ హీరోయిన్.. నెటిజన్ పోస్ట్ కి రియాక్షన్!

: సాధారణంగా ఒక హీరోయిన్ ఒక స్టార్ హీరో సినిమాలో నటించి.. అది హిట్ అయింది అంటే సహజం అనుకుంటారు. కానీ ఆ హీరోయిన్ మిగతా హీరోల సినిమాలలో కూడా నటించి మంచి విజయాలను అందుకుంటే మాత్రం ఆ హీరోలకి ఈ హీరోయిన్ లక్కీ లేడీ అంటారనడంలో సందేహం లేదు .అలా ఇదివరకే ఒకప్పుడు ఐరన్ లెగ్ అనిపించుకున్న శృతిహాసన్ ఆ తర్వాత వరుసగా స్టార్ హీరోల సినిమాలలో నటించి గోల్డెన్ లేడీగా పేరు సొంతం చేసుకుంది. ఇక ఈ మధ్యకాలంలో వచ్చిన మీనాక్షి చౌదరి కూడా అంతే .. ఆమె నటించిన ప్రతి సినిమా కూడా విజయం సాధించడంతో అందరూ ఆమెను లక్కీ ఛార్మ్ అంటూ పొగిడారు. 00:00 / 02:25 ఇప్పుడు ప్రముఖ హీరోయిన్ త్రిష పేరు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ముఖ్యంగా ఆ ముగ్గురు హీరోలకు లక్కీ లేడీ అంటూ ఒక నెటిజన్ చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా దీనిని త్రిష రీ పోస్ట్ చేసింది. తాజాగా తన ఇంస్టాగ్రామ్ స్టోరీస్ లో పెట్టిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కోలీవుడ్ స్టార్ హీరోస్ బ్లాక్ బస్టర్ మూవీలలో ఈమె భాగం కావడమే ఇందుకు ప్రధాన కారణం. అందుకే ఒక అభిమాని చేసిన పోస్ట్ వైరల్ అవ్వడంతో దీనిని ఆమె షేర్ చేస్తూ ధన్యవాదాలు తెలిపింది.పూర్తి వివరాల్లోకి వెళితే.. 2023లో ప్రస్తుత తమిళనాడు సీఎం, కోలివుడ్ స్టార్ హీరో విజయ్ తో లియో సినిమాలో త్రిష నటించింది. లోకేష్ కనగరాజు దర్శకత్వం వహించిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా రూ.600 కోట్లకు పైగా కలెక్షన్లు వసూలు చేసింది. అంతేకాదు విజయ్ కెరియర్ లోనే అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రంగా రికార్డు సృష్టించింది. త్రిష నటించిన ఈ సినిమా మంచి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది.. ఆ తర్వాత 2025లో అజిత్ కుమార్ హీరోగా నటించిన చిత్రం గుడ్ బ్యాడ్ అగ్లీ.. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటించింది యాక్షన్ ఎంటర్టైనర్ గా వచ్చిన ఈ సినిమా రూ.248 కోట్లకు పైగా వసూళ్లు సాధించి అజిత్ కెరియర్ లోనే అతిపెద్ద హిట్ మూవీగా నిలిచింది. ట్రోలింగే ఈ రెండు చిత్రాల ఫలితాలను కాస్త పక్కన పెడితే..తాజాగా కోలీవుడ్ మరో స్టార్ హీరో సూర్యతో కరుప్పు సినిమా చేసి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. గత కొంతకాలంగా సరైన హిట్ లేక ఇబ్బందులు పడుతున్న సూర్య ఈ కరుప్పు చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్నాడు. ఈ చిత్రాన్ని తెలుగులో వీరభద్రుడు పేరుతో విడుదల చేసిన విషయం తెలిసిందే . అలా ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా ఇప్పటివరకు సుమారుగా రూ. 300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది .



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**